సూర్య
చిత్తూరు జిల్లా తిరుపతి జిల్లా
గురువారం | 01 ఫిబ్రవరి 2024 | పేజీలు 8

## తిరుపతి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీ షా

**జిల్లాను అన్ని శాఖల సమన్వయంతోద ప్రగతి పథంలో నడిపిస్తాం...జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా**

తిరుపతి, జనవరి 31 (సూర్య బ్యూరో) తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతి జిల్లాలో కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించడం ఎంతో సంతోషంగా ఉందని, జిల్లాను అన్ని శాఖల సమన్వయంతో ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా అన్నారు.బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ చేరుకున్న లక్ష్మీ షా కు అర్చకులు వేద మంత్రాలతో పూర్ణకుంభ స్వాగతం పలుకగా, జెసి శుభం బన్సల్, డిఆర్ఓ పెంచల కిషోర్ వెంట రాగా కలెక్టర్ ఛాంబర్ నందు లక్ష్మీ షా తిరుపతి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు.

వివరాలు 2లో



బాధ్యతలు స్వీకరిస్తున్న కలెక్టర్ లక్ష్మీషా

### ఇళ్ళ స్థలాలు అర్హులకా

## వైసీపీ కార్యకర్తలకా

**జనసేన పార్టీ మహిళా నేత కోటా వినుత కోటా**



వినుతకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

**తొట్టంబేడు మేజర్ న్యూస్**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారంలొ భాగంగా తొట్టంబేడు మండలం, కాసరం గ్రామంలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించిన నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి వినుత కోటా ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమెకు పూల వర్షంతో , మంగళ వాయిద్యాలతో వినుతకి జన సైనికులు స్వాగతం పలికారు, గ్రామంలో ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించడం జరిగింది.

మిగతా 2లో

### తిరుపతి లో

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ హత్య



**తిరుపతి, జనవరి 31 (సూర్య బ్యూరో)** శ్రీవారి దర్శనం కోసం వచ్చిన బస్సు డ్రైవర్ హత్యకు గురయ్యాడు...ఈ ఘటన బుధవారం తిరుచానూరులో జరిగింది.

మిగతా 2లో

### తిరుపతి టీడీపీ లో వీడని

# టికెట్ల చిక్కుముడి

**ఐ వి ఆర్ ఎస్ సర్వే తో నేతల్లో గుబులు... ముందువరుసలో ఇద్దరు ఆశావహులు**

తిరుపతి టీడీపీలో టికెట్ల చిక్కుముడి ఇప్పట్లో వీడేలా లేదు. రోజు, రోజుకు ఆశావహుల సంఖ్య పెరిగిపోతోంది..ఇటు జనసేన, అటు టీడీపీలో అభ్యర్థులు మేమంటే..మేము అన్నట్లు పోటీ పడుతున్నారు..జనసేన, టీడీపీ అధిష్టానాలు మాత్రం తిరుపతి బరిలో దేశం పోటీ చేస్తుందా? లేకుంటే జనసేన రంగం లోకి దిగుతుందా అనేది స్పష్టత లేక అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు..మరో వైపు ఉన్న పలంగా రెండు రోజుల క్రితం టీడీపీ కేంద్ర కార్యాలయం నుంచి తిరుపతి బరిలో ఉన్న అభ్యర్థుల పై ఐ వి ఆర్ ఎస్ సర్వే చేసింది..ఇందులో ఎలైట్ ఆసుపత్రి అధినేత డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, టీడీపీ సీనియర్ నేత జె బి శ్రీనివాస్, ఊక విజయకుమార్, మాజీ ఎం ఎల్ ఏ సుగుణమ్మ మనవరాలు కీర్తి ఇప్పటి వరకు ఆశావహుల గా వున్నారు. దీంతో తిరుపతి నుంచి టీడీపీ పోటీ చేస్తోందని నమ్మకం కొంత వరకు ఆశావహులు అంటున్నారు..కానీ ఇప్పటికీ స్పష్టత రాకపోవడం నేతలను విస్మయానికి గురిచేస్తోంది..ఈ నేపథ్యం లో తిరుపతి నియోజకవర్గం నుంచి ప్రజా ప్రతినిధిగా ఎన్నికవ్వాలని చాలా మంది ఆశపడుతున్నారు. దేశ విదేశాల్లోని ప్రముఖులతో పరిచయాలు సులభంగా ఏర్పడుతాయని భావించి ఆశావహులు పెరిగి పోతున్నారు. ఈ సారి వై సి పి నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి కుమారుడు అభినయ్‌రెడ్డికి అవకాశం కల్పించింది. వైసీపీలో భూమన ఫ్యామిలీకి తప్ప మరొకరికి టికెట్ దక్కే అవకాశం లేదు. తిరుపతి సెగ్మెంట్లో ఇతర సామాజికవర్గాల వారి ప్రాబల్యం ఉన్నప్పటికీ .. భూమన కుటుంబానికే వైసీపీ ప్రాధాన్యత ఇస్తుంది.



తిరుపతి, సూర్య బ్యూరో




మిగతా 02

## టీటీడీ చైర్మన్‌ను కలిసిన జిల్లా కలెక్టర్



వివరాలు 2లో

## శ్రీవారి సేవలో తమిళ సినీ నటుడు ధనుష్



**తిరుమల, మేజర్‌న్యూస్**

తమిళ సినీ నటుడు ధనుష్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. మంగళవారం తిరుపతిలో సినిమా షూటింగ్ షెడ్యూల్ లో పాల్గొన్న ధనుష్ రాత్రి తిరుమలకు చేరుకొని బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు ధనుష్‌కు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసారు.

### దారి వదిలారు

## స్పీడ్ బ్రేకర్లు మరిచారు

వివరాలు 2లో



సూర్య



## నిబంధనలు పాటించని ఉద్యోగులపై చర్యలు తప్పవు : విసి



రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న ఉపకులపతి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** యూనివర్సిటీలో నిబంధనలో పాటించని ఉద్యోగులపై చర్యలు తప్పవని ఉపకులపతి ఆచార్య శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిపాలన కార్యాలయం పరీక్షలు, అకాడమిక్ విభాగాలను విసి శ్రీకాంత్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. విధులకు డుమ్మా కొట్టిన కొందరు ఉద్యోగులు అప్పటికీ విధుల్లోకి రాకపోవడం గుర్తించారు. హాజరు పట్టికను పరిశీలించి విధులకు రాని వారికి గైర్హాజరు నమోదు చేశారు. సంబంధిత విభాగ అధికారులకు సమయపాలన పాటించాలని దిశానిర్దేశం చేశారు. నిబంధనలు పాటించని ఉద్యోగులపై శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు సహకరిస్తూ, స్నేహభావంతో మెలుగుతూ విధులు చేయాలని, అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు. ఇకనైనా ఉద్యోగులు సమయానికి వీధుల్లో హాజరై విద్యార్థులకు సహకరించాలని, లేని పక్షంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని సూచించారు.

### డిప్యూటీ తాహాసిల్దార్
## లక్ష్మీపతి సేవలు మరువలేనివి



**కార్వేటినగరం,మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీపతి పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక తాసిల్దార్ రవికుమార్ అధ్యక్షుడు జరిగింది మాట్లాడుతూ ఇతని సేవలు మరువలేమన్నారు. వృత్తి పట్ల అంకిత భావంతో పని చేశారని కొనియాడారు. అనంతరం కార్యాలయ సిబ్బంది, ఎంపీడీవో మోహన్ మురళి, మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్ మనోజ్ కుమార్, తాసిల్దార్ అమరేంద్ర బాబు, వీఆర్వోలు ఆర్ఏలు కార్యాలయ సిబ్బంది, వైకాపా నాయకుడు బాలాజీ నాయుడు, స్థానిక సర్పంచ్ ధన జయ వర్మ, ఉప సర్పంచ్ శాంతి శేషాద్రి, ఎంపీటీసీలు డీలర్లు, సర్పంచులు సన్మానించారు.

### సీఎం ఓ కార్యాలయము నుండి రాజేష్‌కు పిలుపు

వెదురుకుప్పం, మేజర్‌న్యూస్: విజయ వాడలోని రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కార్యాల యం నుండి గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసిపి నేత నూక తోటి రాజేష్‌కు పిలుపు అందింది. సమాచారం మేరకు మంగళవారం రాత్రి నూక తోటి రాజేష్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసారు. జగన్మోహన్ రెడ్డిని రాజేష్ సన్మానించి సత్కరించారు. రాజకీయాలపై సుమారు పది నిమిషాలు చర్చలు కొనసాగినట్లు తెలిసింది.



ముఖ్యమంత్రిని సన్మానిస్తున్న రాజేష్

# పన్నుల వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించండి : కమీషనర్



అధికారులకు సూచనలు ఇస్తున్న కమిషనర్ అరుణ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలో పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని నగర కమిషనర్ డా. జె అరుణ నగరపాలక అధికారులు, వార్డు కార్యదర్శులను ఆదేశించారు. బుధవారం నగర పాలక కార్యాలయంలో పన్నుల వసూళ్లపై ఇంజనీరింగ్, రెవెన్యూ, ప్రజారోగ్య విభాగం, ప్రణాళిక విభాగం, అకౌంట్స్ సెక్షన్ అధి.కారులు, వార్డు అడ్మిన్ కార్యదర్శులు, సీ వోలు, ఆర్పీలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని విభాగాలు సమన్వయంతో పన్నుల వసూళ్ల కోసం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రధా నంగా ఆస్తి పన్ను వసూ ళ్లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికతో క్షేత్రస్థాయికి వెళ్లాలన్నారు. ప్రతి వార్డుకు సంబంధించి క్లస్టర్ స్థాయిలో పన్నుల జాబితాను, దీర్ఘకాలిక బకాయిల జాబితాను సిద్ధం చేసి, ప్రతిరోజూ డోర్ టు డోర్ వెళ్లాలన్నారు. పన్నుల వసూళ్ల కోసం వార్డుల వారిగా ప్రత్యేక అధికా రులను నియమించారు. ప్రత్యేక అధికారులు వార్డు అడ్మిన్ కార్యదర్శులను, వాలంటీర్లను సమన్వయం చేసుకొని పన్నులు వసూళ్ళు వేగవంతం చేయాలన్నారు. పన్నుల వసూళ్లపై ప్రజలకు అవగాహన కల్పించాలని, పాజిటివ్ గా మాట్లాడాలన్నారు. పన్ను చెల్లింపదారులతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. వాటర్ టాక్స్, అడ్వర్టైజ్మెంట్, ట్రేడ్ లైసెన్స్, క్లాప్ యూజర్ ఛార్జీలు వసూళ్ల పైన సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. వార్డు, క్లస్టర్ స్థాయిలో రూపొందించిన ప్రణాళిక ద్వారా పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ గోమతి, ఎంహెచ్వో డా. లోకేష్, సీఎంఎం గోపి, ఆర్వో గోపాలకృష్ణ, వార్డు కార్యదర్శులు, సీవోలు ఆర్పీలు పాల్గొన్నారు.



### నేడే సుబ్రమణ్య స్వామి ఆలయంలో రాజగోపురం కుంభాభిషేకం

**కార్వేటి టినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం కుమారగిరిపై వెలసిన వల్లి దేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి ఆలయంలో రాజగోపురం మహా కుంభాభిషేకంలో భాగంగా ఉదయం ఆలయంలో అభిషేకం ఆరాధన , మంగళహారతి, కలశ స్థాపన, సాయంత్రం ఆలయం వద్ద గణపతి పూజ పుణ్యాహా వాచన, వాస్తు పూజ, వాస్తు బలి,యాగశాల ప్రవేశం, గణపతి హెూమం, సుబ్రహ్మణ్య స్వామి హెూమం , నవగ్రహ హెూమం, పూర్ణాహుతి, రాజు గోపురం పై కలిసి స్థాపన కార్యక్రమాలు నిర్వహించి, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, సభ్యులు కుప్పారెడ్డి ,పయణీ , కుమార్ ఆచారి, మంజుల జయమ్మ రేవతి హరికుమార్ కార్య నిర్వహణ అధికారి కృష్ణ నాయక్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నా భర్త బొజ్జల సుధీర్ రెడ్డిని ఆశీర్వదించండి

### తెలుగుదేశం మహిళా నేత బొజ్జల రిషిత రెడ్డి

**శ్రీకాళహస్తి రూరల్ మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి మండలం, కాపుగున్నేరి, చెర్లోపల్లి గ్రామాల నందు ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికలల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి కాపుగున్నేరి, చెర్లోపల్లి గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కామేష్ యాదవ్, క్లస్టర్ బత్తిరెడ్డి, యూనిట్ నాయకులు జగదీశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, చెంచయ్య నాయుడు, ఈశ్వర్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, పాపి రెడ్డి, కాపుగున్నేరి నాయకులు నాగార్జున రెడ్డి,ప్రసాద్ రెడ్డి, మణి, కోదండ రామయ్య, గోపినాథ్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వంశీ,చెర్లోపల్లి నాయకులు వెంకటేశ్వర్లు,ప్రజాపతి, శ్రీనివాసులు, విజయ్ కుమార్, రమేష్ నాయుడు, మధు నాయుడు, గురుస్వామి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు,



తెలుగుదేశం పార్టీ ప్రచారంలో బొజ్జల కుటుంబం

# సేవా కార్యక్రమాలకు అడ్డుపడడం దారుణం

### జి జే ఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గురజాల జగన్ మోహన్



గురజాల జగన్ మోహన్

చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్. నియోజకవర్గం లోని ప్రజల కోసం చేస్తున్న సేవా కార్యక్రమాలను మునిసిపల్ అధికారులు అధికార పార్టీ మెప్పు కోసం అడ్డుపడడం సమంజసం కాదని జి జే ఎం ఫౌండేషన్ చేర్మెన్ గురజాల జగన్ మోహన్ తెలిపారు. బుధవారం నగరం లోని స్థానిక జిజేఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జి జే యం మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గంలో గత ఏడు నెలల కాలంలో జిజేఎం చారిటబుల్ ట్రస్ట్‌ద్వారా అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అందులో భాగం గానే వాకర్స్ అసోసియేషన్ అభ్యర్థన మేరకు చిత్తూరు నగరం లోని స్థానిక కట్టమంచి చెరువు గటుపై తమ ట్రస్టు ఆధ్వర్యంలో బల్లలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాని నగర పాలక సంస్థ అధికారులు బళ్ళలపై పసుపు రంగు ఉంది అనే నెపంతో వాటిని తొలగించడం దారుణం అన్నారు. ఇందులో ఎటువంటి రాజకీయ కోణం లేదన్నారు, మునిసిపల్ అధికారులు ఆలోచించకుండా అధికార పార్టీ ఒత్తిడికి తాము ఏర్పాటుచేసిన పల్లెలను హుటా తొలగించడం దారుణం అన్నారు. అధికారం ఏరాజకీయ పార్టీకి శాశ్వతం కాదని,ప్రభుత్వ అధికారులు సమన్వయం పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## శిరీషకి డాక్టరేట్ డిగ్రీ ప్రధానం



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** స్విమ్స్ యునివర్సిటీలో బయోటెక్నాలజీ విభాగంలో పరిశోధనలు చే పట్టిన విద్యార్థిని కొడవల శిరీషకి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పి హెచ్.డి) పట్టాను ప్రధానం చేసినట్లు స్విమ్స్ డైరక్టర్ డాక్టర్ అర్‌వికుమార్ తెలిపారు. కొడవల శిరీష అల్లైడ్ హెల్త్ సైన్సెస్ విభాగం క్రింద బయోటెక్నాలజీ నందు ఇన్‌విట్రో జనరేషన్ ఆఫ్ కెరటినోసైట్స్ ఫ్రమ్ హ్యూమన్ హెమ టోపోయిటిక్ స్టెమ్ సెల్స్ అనే అంశంపై పరిశోధన నిర్వహించారు. స్విమ్స్ బయోటెక్నాలజీ విభాగం చీఫ్ గైడ్ ప్రొఫెసర్, విభాగాధిపతి డాఎం పి.వి.జి.కె.శర్మ పర్య వేక్ష ణలో కొడవల శిరీష సమర్పించారు. ఈ మేరకు బుధ వారం ఈ గ్రంధాన్ని యూనివర్సిటి బోర్డ్ ఆఫ్ ఎగ్జామి నేషన్ వారు పరిశీలించి పి.హెచ్.డి డిగ్రీ ప్రధానం చేసి న ట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా. వనజాక్షమ్మ అధి కారంగా బుధవారం ప్రకటించారు. ఈ సందర్భంగా పరి శోధక విద్యార్థి కొడవల శిరీషని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆ ర్.వి.కుమార్, డీన్ డా.అల్లాడి మోహన్, మెడికల్ సూపరింటెండెంట్ డా .రామ్, ఆర్.ఎం.ఓ. డా. కోటిరెడ్డి, వివిధ విభాగా ధిపతు లు, సిబ్బంది,విద్యార్థులు,అభినందనలు తెలిపారు.

## ఆధ్యాత్మిక భావవ్యక్తి కోసమే ధార్మిక



వేద సదస్సు ఏర్పాట్లను పరిశీలిస్తున్న టీటీడీ ఛైర్మన్

**తిరుమల, మేజర్‌న్యూస్ :** తిరుమలలో ఫిబ్రవరి 3, 4, 5 వ తేదీల్లో టీటీడీ నిర్వహిస్తున్న వేద సదస్సు ఏర్పాట్లను టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి పరిశీలించారు. వేద సదస్సు ఏర్పాట్లకు సంబంధించిన అధికారులకు ఛైర్మన్ పలు సూచనలు చేశారు. సనాతన హిందూ ధర్మాన్ని మారుమూల ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేయాలనే లక్ష్యంతో టీటీడీ ఈ సదస్సును ఏర్పాటు చేస్తోంది. ఎవేద సదస్సుకు దేశ వ్యాప్తంగా 57 మంది పీఠాధి పతులు,స్వామీజీలు హాజరు కానున్నారు. పీఠాదిపతి, మ ఠాధిపతుల సలహాలు, సూచనలను తీసుకొని ధార్మిక కార్యక్రమాలు టీటీడీ చేపట్టనుంది. అనంతరం టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ మతాంతీకరణలు అడ్డుకోవడానికి టిటిడి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హిందు ధార్మిక ప్రచారం నిర్వహి స్తూన్నామన్నారు. ధర్మ ప్రచారాని మరింత విస్తృతంగా నిర్వహించేందుకు మఠాధిపతులు, పిఠాధిపతులు సలహాలు స్వీకరించేందుకు ధార్మిక సదస్సు నిర్వహిస్తూన్నామని తెలిపారు. 57 మంది మఠాధిపతులు,పిఠాధిపతులు సదస్సుకు హాజరవు తున్నారని తెలియజేశారు. ఇప్పటికే టిటిడి ఆధ్వర్యంలో దళిత గోవింద, కళ్యాణమస్తూ, కళ్యాణోత్సవాలు వంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూన్నామన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెంగళూరుకు చెందిన చక్రవర్తి, వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి సురేష్ కుమార్ మా ట్లాడుతూ ప్రతి శుక్రవారం, శనివారం భక్తులు ప్రజలు వారింట్లో జరిగే శుభకార్యాలు పుట్టినరోజు, పెళ్లిరోజు ఇలాంటి కార్యక్రమాలకు ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని భకులకు ఏర్పాటు చేసే అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చుని తెలిపారు. భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న దృశ్యం

# సమాచార శాఖలో విజయసింహా రెడ్డి సేవలు మరువలేనివి

## సమాచార శాఖ డిడి బాలకొండయ్య





**తిరుపతి, జనవరి 31 (సూర్య బ్యూరో) :**సమాచార శాఖలో విజయసింహా రెడ్డి సేవలు మరువలేనివని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య తదితర సమాచార శాఖ అధికారులు పేర్కొ న్నారు.తిరుపతి డి పి ఆర్ ఓ గా పనిచేస్తున్న విజయ సింహారెడ్డి బుధవారం పదవీ విరమణ చేసిన సందర్భంగా కలెక్టరేట్ లోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తిరుపతి డిఐపిఆర్ఓ బాలకొండయ్య మాట్లాడుతూ... బుధవారం పదవీ విరమణ చేసిన డిపిఆర్ఓ విజయసింహారెడ్డిని స్ఫూర్తిని తీసుకొని సమాచార శాఖ అధికారులు, సిబ్బంది పని చేయాలని పేర్కొన్నారు. సుమారు 33 సంవత్సరాలు సమాచార శాఖలో వివిధ హోదాల్లో పనిచేసిన విజయసింహారెడ్డి సమర్థవంతంగా తన విధులను నిర్వర్తించి ఉన్నతాధికారుల మన్ననలను పొందడం జరిగిందన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుపతి లాంటి జిల్లా కేంద్ర ంలో ప్రతిరోజు వివిఐపి, వీఐ పీల పర్యటనలు, జిల్లా కలెక్టర్ వారి రోజువారి కార్యక్రమా లను అటు మీడియాతో సమ న్వయం చేసుకొని విస్తృత ప్రచారం నిర్వహించే వార న్నారు. ఏ బాధ్యతలు అప్పగిం చినను వాటిని సమర్థవంతంగా నిర్వర్తించే వారని కొనియాడారు. సమాచార శాఖ రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్లు చంగల్ రెడ్డి, జయలక్ష్మి లు మాట్లాడుతూ... 33 ఏళ్ల సర్వీస్ కాలంలో విజయసింహారెడ్డి ప్రతి అధికారి మన్ననల్ని పొందడంతో పాటు సిబ్బంది అందరితో ఎంతో సమన్వయంగా కలిసిపోయి పని చేసేవారని, ఉన్నత అధికారుల ఆదేశాలను ఎన్నడూ గౌరవించే వా రని, ఏ పని అప్పగించినా వాటిని సమర్థంగా నిర్వహించేవారు అని పేర్కొన్నారు. డిపిఆర్ఓలు పురుషోత్తం, వెంకటరమణ మాట్లాడుతూ... నేటితో పదవీ విరమణ చేస్తున్న విజయసింహా రెడ్డితో తమకు ఎన్నో ఏళ్ల అను బంధం ఉందని శాఖా పరంగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా విజయసింహారెడ్డి యొక్క వ్యక్తిత్వం, స్నేహభావం తో మెలిగే వారమని, సమాచార శాఖలో ఎన్నో రాష్ట్ర స్థాయి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో విజయసింహా రెడ్డి పాత్ర ఉండేదని, కీలకమైన విధులను బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించే వారని కొనియాడారు. కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన సమాచార శాఖ పిఆర్వోలు, డివిజనల్ పిఆర్వోలు విజయ సింహ రెడ్డి సేవలను కొనియాడారు. చివరగా కార్యక్రమంలో పదవి విరమణ చేసిన విజయ సింహ రెడ్డి మాట్లాడుతూ... అధికారులు, సిబ్బంది అందరి సహకారంతో తాను సమాచార శాఖలో 33 ఏళ్లుగా సంతృప్తికరంగా విధులు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందుకు సహకరించిన ఉన్నతాధికారులు, సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం సమాచార శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ జిల్లాల నుంచి వచ్చిన వారు విజయ సింహా రెడ్డిని ఘనంగా సన్మానించారు. డివిజనల్ పిఆర్ఓ మస్తాన్, ఈశ్వరమ్మ, సుబ్బరామయ్య, రిటైర్డ్ ఏవీఎస్ లు సుబ్రహ్మణ్యం కుమార్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన సమాచార శాఖ అధికారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మను మించిన దైవమున్నదా!



**తిరుపతి, జనవరి 31 (మేజర్ న్యూస్ బ్యూరో) :**అమ్మా.. .అమ్మ ంటే దైవం...అమ్మ అంటే నాకు ప్రాణం..ఈ ప్రపంచం లో తల్లికి మించిన దైవం లేదు అంటున్నాడు మన తిరుపతి జిల్లా కొత్త కలెక్టర్ లక్ష్మిషా...ఆయన బుధవారం బాధ్యతలు తీసుకున్న వెంటనే తల్లి లక్ష్మమ్మను తన ఛాంబర్ వద్దకు పిలిపించి ఆప్యాయంగా...చిరునవ్వు చిందిస్తూ..గట్టిగా తల్లి ని దగ్గరకు తీసుకొని పలకరించాడు..అలాగే తన తండ్రి గంగ ముత్తయ్య, కుటుంబ సభ్యులను పిలిపించుకుని ఫోటో దిగాడు..ప్రతి ఒక్కరినీ నవ్వుతూ ఇటు అధికారులను,అటు మీడియాను, కుటుంబ సభ్యులను నవ్వుతూ పలకరించడం అక్కడున్న వారిలో ఆనందం కనిపించింది..మరీ సాదా సీదా గానే ఉండడం గమనార్హం..

## శ్వేత డైరెక్టర్ గా భూమన్



**తిరుపతి, జనవరి 31 (సూర్య బ్యూరో) :**తిరుమల తిరుపతి దేవ స్థానాల (టి టి డి ) కు చెందిన శ్రీ వెంకటేశ్వర ఉద్యోగుల శిక్షణా అకాడమీ ( శ్వేత ) డైరెక్టర్ గా భూమన్ (భూమన సుబ్ర హ్మణ్యం రెడి) నియమితులయ్యారు. టి టి డి కళాశాల లో సు దీర్ఘ కాలం అధ్యాప కుడుగా పని చేసి పదవీ విరమణ చేసిన భూమన్ రాయలసీమ ఉద్యమ నాయకుడుగా, ఉపన్యాసకులు గా ప్రసిద్ధి చెందారు. గతంలో శ్వేత డైరెక్టర్గా పని చేసారు.ఆ సమయంలో ఉద్యోగుల శిక్షణా కా ర్యక్రమాలతో పాటు తరి గొండ వెంగమాంబ ప్రాజెక్ట్ ఏర్పాటు కు, టి టి డి డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు కు విశేష కృషి చేసారు. ఆయన సోదరుడు భూ మన కరుణాకర్ రెడ్డి ప్రస్తు తం తిరుపతి శాసనసభ్యుడు, టిటిడి చైర్మన్గా ఉన్నారు. ఇటీవలి ధర్మకర్తల మండలి తీర్మా నం ప్రకారం భూమన్ ను మరోసారి శ్వేత డైరెక్టర్ గా నియ మిస్తూ టి టి డి తాజాగా ఉత్తర్వులు జా రీ చేసింది. ఆ ప్రకారం రెండేళ్ల పాటు ఆయన ఆ పదవిలో కొనసాగనున్నారు.

## అన్నదానం

**తిరుపతి మేజర్ న్యూస్ :** శ్రీ వెంకటేశ్వర సెంట్రింగ్ యూనియన్ నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారంతిరుపతి ప్రెసిడెంట్ పూల సుబ్రహ్మణ్యం సెక్రటరీ ముని రాజా ఆచారి కోశాధికారి మునిరత్నం వారి ఆధ్వర్యంలో సుమారు 1000 మందికి తిరుపతి రుయా హాస్పిటల్ వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి అసోసియేషన్ తరపున పేదలకు అన్నదానం చేయడం జరుగుతుందన్నారు. ఒకపక్క అసోసియేషన్ను బలోపేతం చేసుకొని పోతూ మరోపక్క పేదవారిని ఆర్థికంగా సామాజికంగా ఎదిగేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలియజేశారు.

## బి టి ఏ అసోసియేషన్ నిరసన



**తిరుపతి అర్బన్ మేజర్ న్యూస్ :**బహుజన టీచర్స్ అసోసియేషన్ కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపటారు. రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు విద్య ఉపాధ్యాయ రంగాలకు సంబంధించి దీర్ఘకాలిక సమస్యలను పరిశీలించాలని డిమాండ్ చేస్తూ బి టి ఏ తిరుపతి శాఖ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బి టి ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగాల సమస్యలను గాలికి వదిలేసి నిరంకుశ విధానాలను అవలంబిస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగానే ఫిబ్రవరి 5న విజయవాడలో జరిగే ధర్నాకు ఎక్కువమంది ఉపా ధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయా లని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ కమి టీ సభ్యులు ఆంజనేయులు, రాష్ట్ర అదనపు కార్యదర్శి పేరు నేటి రామకృష్ణ, మల్యాద్రి, తిరుపతి జిల్లా అధ్య క్షులు తేనెబండ్ల విశ్వనాథం, జనరల్ సెక్రెటరీ వెంకట్రావు, ట్రెజరర్ పున్నకు వెంకటయ్య, బి టి ఏ సభ్యులు జ్యోతి, రాజయ్య, రామ్మూర్తి, గిరి ,జైబాల, వెంకట స్వామి, విజయ్ ,మోహన్ , కృష్ణయ్య, వెంకటయ్య ,నాగరాజు , గణేష్ ,ఆదికేశవులు, శివ పాల్గొన్నారు.

## గంగవరం సి.ఐ.పై కేసు నమోదు చేసిన ఎన్ హెచ్ ఆర్సీ

**గంగవరం, జనవరి 31 (మేజర్ న్యూస్)...**గంగవరం సి ఐ పై కేసు నమోదు చేయాలని మానవ హక్కుల సంఘం పోలీసులను ఆదేశించింది..పుంగనూరు మండలం చదళ్ల లో ఈనెల 12 వ తేదీ బీసీవై పార్టీ ధర్మపోరాట సభకు అనుమతులు లేవని పోలీసులు అడ్డుకున్నారు. గంగవరం సి.ఐ.కృష్ణ మోహన్ బీసీవై పార్టీ కార్యకర్తను చెప్పుతో కొట్టారని జాతీయ మానవ హక్కుల కమిషన్ కు బీసీవై పార్టీ అధ్యక్షుడు రామ చంద్ర యాదవ్ పిర్యాదు చేసారు. బీసీవై పార్టీ అధ్య క్షుడు రామ చంద్రా యాదవ్ పిర్యాదు మేరకు గంగవరం సి.ఐ.కృష్ణ మోహన్ పై కేసు నమోదు చేయనున్నారు. పుంగనూరు సి.ఐ.రాఘవరెడ్డి,చౌడేపల్లి సి. ఐ.కృష్ణ రెడ్డి లపై విచారణ జరిపించాలని మానవ హక్కుల సంఘం ఆదేశించింది.

# పెరిక బలిజ కుల సర్టిఫికెట్లను మంజూరు చేయాలి



**కల్లూరు మేజర్ న్యూస్.** పులిచెర్ల మండలంలో పెరిక బలిజ కుల సర్టిఫికెట్లు రెవిన్యూ అధికారులు మంజూరు చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురికావాల్సి వస్తున్నది. గతంలో పలుదపాలుగా పర్మనెంట్ పెరిక బలిజ కుల సర్టిఫికెట్లను మండలంలోని కొన్ని గ్రామాల్లో అధికారులు మంజూరు చేయడం జరిగింది. వారికి కూడా రెవిన్యూ అధికారులు ప్రస్తుతం పెరిక బలిజ కుల సర్టిఫికెట్లు మంజూరు చేయడం లేదు అని చెప్పటంతో చదువుకుంటున్న విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురి కావలసి వస్తున్నది. గతంలో మాకు పెరిక బలిజ కుల సర్టిఫికెట్లు మంజూరు చేసి... ప్రస్తుతం మా పిల్లలకు కుల సర్టిఫికెట్లు మంజూరు చేయకపోవడం పట్ల ప్రభుత్వం పైన మండిపడు తున్నారు. ఇప్పటివరకు కొన్ని గ్రామాల్లో కొంతమందికి ఆన్లైన్ విధానం ద్వారా ఇచ్చారని... ప్రస్తుతం మా పిల్లలకు పెరిక బలిజ కుల సర్టిఫికెట్లు మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేసున్నారు. ఇటీవల కాలంలో తిరుపతి పద్మావతి గెస్ట్ హౌస్ నందు బీసీ కమిషన్ చైర్మన్ కూడా గతంలో పెరిక బలిజ కుల సర్టిఫికెట్లను మంజూరు చేసి ఉంటే తక్షణమే ఆయా జిల్లా కలెక్టర్లు పెరిక బలిజ కుల సర్టిఫికెట్లను మంజూరు చేయాలని ఆదేశాలు పంపినప్పటికీ ఇప్పటి వరకు రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. పెరిక బలిజ కులస్తులు ఇప్పటివరకు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని... తమ పిల్లలకు పెరిక బలిజ కుల సర్టిఫికెట్లను మంజూరు చేస్తే ఉద్యోగ అవకాశాల్లో అవకాశం కలుగుతుందని ఆశ బాగుంది వ్యక్తం చేస్తున్నారు. గత ంలో పెరిక బలిజ కుల సర్టిఫికెట్లు పొందిన వారి కుటు ంబాల వివరాలు సేకరించి.. గతంలో ఇచ్చిన సర్టిఫికె ట్లను పరిశీలించి పెరిక బలిజ కుల సర్టిఫికెట్లను మం జూరు చేయాలని జిల్లా ఉన్నతాధికారులను వేడుకుం టున్నారు.

# పేదలను సంపన్నులుగా చేయాలనేదే తెదేపా ధ్యేయం: పులివర్తినాని తనయుడు వినీల్





రామచంద్రపురం,.మేజర్ న్యూస్ : పేదలను ఆర్థిక సంపన్నులుగా చేయాలన్నదే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని చంద్రగిరి నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడుపులివర్తి వినిల్ అన్నారు.బుధవారం మండల ంలోని కట్టక్రింద వెంకటాపురం పంచాయతీలో మీ ఇంటి వద్దకు మీపులివర్తి నాని, బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యార ంటీ కార్యక్రమాన్ని తెదేపా మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ము ందుగా పులివర్తి వినీల్ కి జనసేన, టీడీపి నాయకులు, కార్యకర్తలుఘనంగా స్వాగతం పలికి గజమాల వేసి ఘనంగా సత్కరి ంచి సాదరంగా గ్రామంలోకి ఆహ్వానించారు. ఈ క్రమ ంలోనే కె.కె.విపురంపంచాయతీలోని పెద్దినాయు డుక ండ్రిగ, తొట్టికాడ ఇండ్లు, శెట్టి వారిపల్లి, కె.కె.వి పురం గ్రా మాలలో పర్యటించారు అడుగడుగునా ప్రజలు పులివర్తి వినీల్ కి బ్రహ్మరథం పడుతూ మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు . తొట్టికాడ ఇండ్ల వద్ద ఓ రైతుతో కాడి ఎద్దుల పట్టుకుని కొద్దిసేపు పొలందున్నారు అనంతరం రైతుతో ముచ్చటించారు. వినీల్ ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు సేకరిస్తూ... భరోసా కల్పిస్తూ... ముందుకు వెళ్లారు. కార్యక్రమంలో నాయకులు మాజీ పార్టీ అధ్యక్షులు ఉమాపతి నాయుడు, కొట్టే నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి, మండల నాయకులు రావిళ్ళ గిరిబాబు, కె మధుసూదన్ రెడ్డి, చేకూరి వెంకటప్రసాద్ ,సాయి ప్రతాప్ రెడ్డి,ముచ్చేలి డిల్లీ నాథ్ రెడ్డి,కొట్టే గిరిధర్ రెడ్డి, కొట్టే ధనుంజయ రెడ్డి, రాఘవేంద్ర నాయుడు,వసంత నాయుడు, విజయ్ కుమార్ రెడ్డి, వెంకటేష్ నాయుడు,కొల్లంగుంట ముని రామిరెడ్డి, జయచంద్రనాయుడు, చెరుకూరి రవి, బాలాజీ,పాల్గొన్నారు



## శివయ్య సేవలో సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్

**- దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్,ఇన్స్పెక్టర్ జనరల్ రైల్వే అరోమాసింగ్ ఠాకూర్ స్వామి అమ్మవార్ల దర్శనార్థం విచ్చేశారు.వీరికి దక్షిణం గాలిగోపురం వద్ద శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మరియు దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేశారు అనంతరం దక్షిణామూర్తి వద్ద వారికి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, దేవస్థాన సిబ్బంది చైర్మన్ సిసి సుదర్శన్ రెడ్డి, వేద పండితులు అర్ధగిరి, ఆంజనేయ శర్మ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ లింక్‌లో అధిక విద్యుత్ మీటర్లు!

**- అధిక మీటర్లుతో పింఛను రాక గిరిజనుని ఇబ్బందులు**

**- కార్యాలయాల చుట్టూ కాళ్ళు అరిగేలా ప్రదక్షిణలు**



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** మండలం కేంద్ర కార్యాలయాలకు కూత వేటు దూరంలో నివ సిస్తున్న గిరిజనుడు కోట్లపాటి గోపి అర్హత ఉన్నా పింఛను అందుకోలేక పోతున్నాడు. 2023 నుండి పింఛనుకు అర్హులు అయినప్పటికీ సుమారుగా 16 విద్యుత్ మీటర్లు వీరి పేరుపై ఆధార్ లింక్ కావడంతో పింఛను అర్హత కోల్పోయారు. స్థానిక ఇందిరానగర్ సచివాలయ సిబ్బంది 13 వార్డు వాలంటీర్ భారతి ప్రత్యేక చొరవతో 8 విద్యుత్ మీటర్లు తప్పించారు. ఇంకనూ 8 విద్యుత్ మీటర్లు తొలగించాలిసి ఉంది.కానీ ఆ మీటర్లు ఎవరి పేరుపై ఉన్నది తెలుస్తుంది కానీ ఆ మీట ర్లు ఏ ప్రాంతంలో ఉందో కనిపెట్టడం కష్టంగా మారిందని సచివాలయ సిబ్బంది తెలిపారు. దీనివల్ల గిరిజనుడు ఇప్పటివరకు పింఛన్ రూ.39,000లు కోల్పోయారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకం చెపుతున్నప్పటికి,కొందరి విద్యుత్ మీటర్ ఎదో ఒక ఆధార్‌కు లింక్ చేయడంతో ఇలాంటి పరిస్థితి ఏర్పడి ఉంటుందని వాపోతున్నారు.విద్యుత్ కార్యాలయం చుట్టు తిరిగి తిరిగి విసిగిపోయిన గోపి చేసేదేమి లేక తన తలరాత అనుకుని ఆవేదన చెందా రు. ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు,సచివాలయ సిబ్బందికి సహకరించి,గోపి పేరుపై ఉన్న విద్యుత్ మీటర్లను తొలగిస్తే కానీ ఇతనికి పింఛను వచ్చే పరిస్థితి లేదు.గ్రామ సభలు జరిగే సందర్భంలో అన్ని శాఖల అధికారులు హాజరైతే ఇలాంటి సమస్యలకు పరిష్కారం చూపవచ్చు. గ్రామ సభల్లో ముఖ్య శాఖల అధికారులు గైర్హాజరు కావడం,ఇలాంటి పేద వారికి శాపంగా మారుతుంది. ఈ విషయంపై మండల, జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ చూపి సమస్యకు పరిష్కారం చూపగలిగితే సచివాలయ వ్యవస్థకు సార్ధకత.

## అధునాతన వసతులతో.. అందుబాటులోకి సామాజిక ఆరోగ్య కేంద్రం

**రూ.7.20 కోట్లతో ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా నిర్మాణం**
**ప్రారంభోత్సవ వేడుకలో తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో అత్యంత అధునాతన సదుపాయాలతో కూడిన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని చిన్నగొట్టిగల్లు మండల ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేతుల మీదుగా అత్యంత వేడుకగా సామాజిక ఆరోగ్య కేంద్రం(ఆసుపత్రి) ప్రారంభోత్సవం జరిగింది. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యవసర విభాగం, ఓపీ, ఈసీజీ, ఆరోగ్య శ్రీకి సంబంధించి ఆరోగ్య మిత్ర సహాయక కేంద్రం తదితర విభాగాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చారని పేర్కొన్నారు. ఆరోగ్య శ్రీ పథకం కింద రూ.25 లక్షల వరకు వైద్య సేవలు పొందేలా చొరవ తీసుకున్నారని కొనియాడారు. చిన్నగొట్టిగల్లు మండల కేంద్రంలో చరిత్రలో నిలిచిపోయేలా సామాజిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం జరిగిందన్నారు. మెరుగైన వైద్య సేవలు ఇకపై చిన్నగొట్టిగల్లు మండల కేంద్రంలో నే పొందవచ్చని తెలిపారు. చిన్నగొట్టిగల్లు మండల ప్రజలకు 26 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం ఓ వరమని వెల్లడించారు. ఆసుపత్రి నిర్మాణంలో చొరవ తీసుకున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎంపీపీ యుగంధర్ రెడ్డి, సిడిసిఎంఎస్ ఛైర్మెన్ సహదేవ రెడ్డి, కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సీలాభాను, సర్పంచ్ మనోహర్, ఎంపీటీసీ విజయ, జెడ్పిటీసీ స్వరూప మహేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

## జయహెూ బీసీ విజయవంతం..

- టీడీపీకి వెన్నుముక బీసీలు
- అభివృద్ధి చేసే భాధ్యత తీసుకుంటా
- డికేటి భూములు రెగ్యులరైజ్ చేస్తా...
- నేను గాని నా కుటుంబం గానీ అవినీతికి పాల్పడితే నిలదీయండి
- 30 అడుగుల రోడ్డు 30 సంవత్సరాల ప్రగతికి బాటగా
- ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా
- చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి “పులివర్తి నాని”



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఊహించని జనం... అంతు చిక్కని అభిమానం.. పరవళ్ళు తొక్కిన ఉత్సాహం.. కేరింతలు కొట్టే యువతతో జయహెూ బిసి సభ విజయవంతమైందని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాళెం మండల బిసి నేతలతో బుధవారం నిర్వహించిన జయహెూ బిసి సదస్సు కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివర్తి నాని, జనసేన ఇన్చార్జి దేవర మనోహర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ జయహెూ బిసి సభకు అధికార పార్టీ నేతలు అడ్డంకులు సృష్టించినా ఊహించని జనం రావడం చూస్తుంటే లక్ష ఓట్లు మెజారిటీ రావడం ఖాయంగా కనిపి స్తోందన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్ర పరిస్థితి ఏవిధంగా ఉందో ఆలో చించాలని సూచించారు. బిసిల కోసం 13 కార్పోరేషన్ ఏర్పాటు చేసి 50 నుంచి 150 కోట్లు నిధులు మంజూరు చేసింది టీడీపీనేనని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం 50 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయలేదని ఆరోపించారు. బిసిలకు లోన్లు పనిముట్లు టీడీపీలోనే వచ్చేవని, ఆన్లైన్‌లో దరఖాస్తు చేసు కుంటే పథకాలు మంజూరు అయ్యేవని అన్నారు. గతంలో టీడీపీకి చెందిన ఎన్ఆర్ఐ అబ్దుల్ ఆలీ భాకరాపేటలో పరిశ్రమ స్థాపిస్తే ... వైసీపీ ప్రభుత్వం కాంపౌండ్ వాల్ తొలగించారని చెప్పారు. ఆయనకు బలవంతంగా వైసీపీ కండువా కప్పారని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలోని 6 మండలాలు అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానన్న ఆయన తలకోన కు డబుల్ రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ హయాంలో గల్లా అరుణ కుమారి తలకోన సిద్దేశ్వర ఆలయం అభివృద్ధికి కృషి చేసిందని చెప్పారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని చెప్పారు. గెలిచిన మొదటి 5 ఏళ్ల లో ప్రభుత్వం అధికారంలో లేదన్న ఎమ్మెల్యే రెండవ సారి జగన్ ఒక్క అవకాశం నినాదంతో గెలిచి నియోజకవర్గ ప్రజలకు కనుమరుగయ్యారని చెప్పారు. ఎమ్మెల్యే తెలంగాణలో కనిపిస్తూ, ఆస్తులు కూడగట్టుకుంటున్నారని అన్నారు. ఈ నాలుగున్న ఏళ్లలో 5 వేలు కోట్లు సంపాదించాడని పేర్కొన్నారు. ఒక్క అవకాశం ఇస్తే కుటుంబ సభ్యుడులా అండగా ఉంటానన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ నేతల డికేటి భూములు పై కేసులు వేశారని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలో డికేటి భూములు రెగ్యులరైజ్ చేసే బాధ్యత తీసుకుంటానని చెప్పారు. అలాగే అధికారంలోకి వచ్చిన నెలలో NREGS పనులు ప్రతి రైతుకు వచ్చేలా చేస్తానన్నారు. ఈ రెండు మండలాల్లో గతంలో 4200 ఓట్లు మైనస్ అని ఈసారి 8400 ఓట్లు మెజారిటీ రావాలన్నారు. రేషన్ బియ్యం 10 కేజీలు ఇవ్వాల్సి ఉండగా 5 కేజీలు మాత్రమే ఇస్తు మిగిలిన 5 కేజీలను ఎమ్మెల్యే కార్వేటినగరం లోని బీరు ఫ్యాక్టరీ కి అమ్ముకుంటున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి భాకరాపేట నుంచి ఎర్ర వారి పాలెం వరకు 30 అడుగులు రెండు మండలాలకు అనుసంధానంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని చంద్రగిరి నియోజకవర్గ ఆరు మండలాలు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని పులివర్తి నాని తెలిపారు. జయహెూ బిసి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు తెలుగుదేశం జనసేన పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార శాఖలో విజయసింహా రెడ్డి సేవలు మరువలేనివి

**- అందరి సహకారంతో 33 ఏళ్లు సంతృప్తికరంగా విధులు నిర్వహించా... విజయసింహారెడ్డి**



తిరుపతి, మేజర్‌న్యూస్: సమాచార శాఖలో విజయసింహా రెడ్డి సేవలు మరువలేనివని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య తదితర సమాచార శాఖ అధికారులు పేర్కొన్నారు. తిరుపతి డిపిఆర్‌ఓగా పనిచేస్తున్న విజయసింహారెడ్డి... బుధవారం పదవీ విరమణ చేసిన సందర్భంగా కలెక్టరేట్ లోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తిరుపతి డిఐపిఆర్ఓ బాలకొండయ్య మాట్లాడుతూ... నేటితో పదవీ విరమణ చేసిన డిపిఆర్‌ఓ విజయసింహారెడ్డిని స్ఫూర్తిని తీసుకొని సమాచార శాఖ అధికారులు, సిబ్బంది పని చేయాలని పేర్కొన్నారు. సుమారు 33 సంవత్సరాలు సమాచార శాఖలో వివిధ హెూదాల్లో పనిచేసిన విజయసింహారెడ్డి సమర్థవంతంగా తన విధులను నిర్వర్తించి ఉన్నతాధికారుల మన్ననలను పొందడం జరిగిందన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుపతి లాంటి జిల్లా కేంద్రంలో ప్రతిరోజు వివిఐపి, వీఐపీల పర్యట నలు, జిల్లా కలెక్టర్ వారి రోజువారి కార్యక్రమాలను అటు మీడియాతో సమన్వయం చేసుకొని విస్తృత ప్రచారం నిర్వహించే వారన్నారు. ఏ బాధ్యతలు అప్పగించినను వాటిని సమర్థవంతంగా నిర్వర్తించే వారని కొనియాడారు. సమాచార శాఖ రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్లు చంగల్ రెడ్డి, జయలక్ష్మిలు మాట్లాడుతూ... 33 ఏళ్ల సర్వీస్ కాలంలో విజయసింహారెడ్డి ప్రతి అధికారి మన్ననల్ని పొందడంతో పాటు సిబ్బంది అందరితో ఎంతో సమన్వయంగా కలిసిపోయి పనిచేసేవారని, ఉన్నత అధికారుల ఆదేశాలను ఎన్నడూ గౌరవించే వారని, ఏ పని అప్పగించినా వాటిని సమర్థంగా నిర్వహించేవారు అని పేర్కొన్నారు. డిపిఆర్‌ఓలు పురుషోత్తం, వెంకటరమణ మాట్లాడుతూ నేటితో పదవీ విరమణ చేస్తున్న విజయసింహా రెడ్డితో తమకు ఎన్నో ఏళ్ల అనుబంధం ఉందని శాఖా పరంగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా విజయసింహారెడ్డి యొక్క వ్యక్తిత్వం, స్నేహభావంతో మెలిగే వారమని, సమాచార శాఖలో ఎన్నో రాష్ట్రస్థాయి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో విజయసింహా రెడ్డి పాత్ర ఉండేదని, కీలకమైన విధులను బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించే వారని కొనియాడారు. కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన సమాచార శాఖ పిఆర్వోలు, డివిజనల్ పిఆర్వోలు విజయ సింహ రెడ్డి సేవలను కొనియాడారు. చివరగా కార్యక్రమంలో పదవి విరమణ చేసిన విజయ సింహ రెడ్డి మాట్లాడుతూ... అధికారులు, సిబ్బంది అందరి సహకారంతో తాను సమాచార శాఖలో 33 ఏళ్లుగా సంతృప్తికరంగా విధులు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందుకు సహకరించిన ఉన్నతాధికారులు, సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సమాచార శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ జిల్లాల నుంచి వచ్చిన వారు విజయ సింహ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పిఆర్ఓ మస్తాన్, ఈశ్వరమ్మ, సుబ్బరామయ్య, రిటైర్డ్ ఏవీఎస్ లు సుబ్రహ్మణ్యం కుమార్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన సమాచార శాఖ అధికారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ ఫ్లెక్సీలు తొలగించండి

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర పరిధిలోని రద్దీగా ఉన్న అనేక ప్రాంతాలలో ఉన్న వైఎస్ఆర్ ఫ్లెక్సీలను పలు సేవ కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఉన్న నమూనాలను తొలగించాలని మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్‌ను మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు నేతృత్వంలో తెలుగుదేశం నాయకులు జి జే ఎమ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గురజాల జగన్ మోహన్, మాజీ మేయర్ కటారి హేమలత, మాజీ జెడ్పిటిసి చైర్మన్ గిర్వాణి చంద్రప్రకాష్ తదితర తెలుగుదేశం నాయకులు కలసి వినతి పత్రం సమర్పించారు.





## క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం

**- జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వై ప్రవీణ్**

తిరుపతి, మేజర్‌న్యూస్: చిన్నప్పటి నుంచి ఆటలు ఆడటం వలన శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం చెందుతారని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వై. ప్రవీణ్ తెలిపారు. ఎస్వియూ స్టేడియంలో బుధవారం జరిగిన జిల్లా స్థాయి ఆడదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వై ప్రవీణ్ చేతులమీదుగా ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడల పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంచి స్పందన వస్తోందని చెప్పారు.ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికి తీసేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు.అనంతరం అంతర్జాతీయ క్రీడాకారులైన సుజన్ కార్తీక్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీఎస్డీవో సయ్యద్ సాహెబ్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీధర్, కోచ్ మాలిని గోపి, హిందూజా, ప్రేమ్, వినోద్ ఆది, ఫిజికల్ డైరెక్టర్లు ప్రభాకర్ రావు బాబు మేనేజర్లు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి సబ్ జైలు తనిఖీ సీనియర్ సివిల్ జడ్జి



శ్రీకాళహస్తి సబ్ జైలును తనిఖీ చేస్తున్న జడ్జి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** 12 వఅదనపు జిల్లా జడ్జి ఆదేశాలు మేరకు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణం సబ్ జైలును శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి సందర్శించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు, కోర్ట్ సిబ్బంది, సబ్ జైలు సిబంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్క రిమాండ్ ఖైదీలు చట్టాలుపై వగాహనా కలిగివుండాలి అన్నారు. అలాగే బెయిల్ గురించి ఉచిత న్యాయం, న్యాయ చట్టం మొదలైన చట్టాలుపై అవగాహనా కలిపిచారు. మీ పరిసరప్రాంతాలు పరిశుభ్రముగా ఉండాలని తెలిపారు. మీకు ఏ సమస్యవున్న ఒక అర్జీ రూపంలో ఇచ్చినచో మీ సమస్య పరిష్కరించుటకు ప్రయత్నిస్తామని తెలిపారు.

## పలమనేరు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా చంద్రారెడ్డి



**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట మండలం పడిగలకుప్పం గ్రామానికి చెందిన చంద్రారెడ్డి రెండవసారి పలమనేరు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా ఎన్నిక ఆయన మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకముతో ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు అప్పజెప్పినందుకు కృతజ్ఞతుడై ఉంటానని తెలిపారు. ఇంతటి పదవి బాధ్యతలు చేపట్టడానికి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పలమనేరు శాసనసభ్యులు యన్.వెంకటే గౌడ కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీకి నిబద్ధుడై పార్టీ అధిష్టానం అభిప్రాయం మేరకు పార్టీకి పనిచేస్తానని అదేవిధంగా 2024లో వై.యస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకుంటామని అదేవిధంగా పలమనేరు నియోజకవర్గ శాసనసభ్యులు యన్. వెంకటే గౌడను మరొకసారి అత్యధిక మెజారిటీతో గెలుపుకు కృషి చేస్తానని తెలియజేశారు.

## పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి హెల్పింగ్ హాండ్స్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమ్మాల్లో భాగంగా నేడు శ్రీకాళహస్తి చెంచులక్ష్మి కాలనీలో ఉన్న పేదలకు ఉచిత బజార్ కార్యక్రమం పేరిట వారికి కావలసిన వస్తువులను హెల్పింగ్ హాండ్ సంస్థ అధినేత మునీర్ బాషా ఆధ్వర్యంలో గరికపాటి రమేష్ సంస్థ సభ్యులు అనేక రకాలు వస్తువులను చెంచులక్ష్మి కాలనీ కాలనీవాసులకు అందజేశారు. ఈ సందర్భంగా మునీర్ బాషా గరికపాటి రమేష్ మాట్లాడుతూ సేవే లక్ష్యంగా హెల్పింగ్ హాండ్స్ సంస్థ గత నెలలుగా ప్రత్యేక ప్రతిభావంతులకు, పేదలకు ప్రతినెల నిత్యవసర సరుకులు అందజేస్తూ, వారికి కావాల్సిన ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందని .అదేవిధంగా ఉచిత బజార్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి, నిత్య జీవితంలో ప్రజలు వాడుకునే వస్తువులను వారికి ఉచితంగా అందజేస్తున్నామని, ఇక రానున్న రోజుల్లో మరింత సేవలను విస్తృతం చేసి అనేకమందికి ప్రత్యేక ప్రతిభావంతులకు వారి జీవనోపాధి కావాల్సిన చిన్నపాటి దుకాణాలు ఏర్పాటు చేస్తామని ,వాటిని ప్రత్యేక ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకొని, వారి జీవనానికి కావాల్సిన సంపాదన సంపాదించుకొని, జీవనం సాగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సభ్యులు కొట్టేసాయి, ఢిల్లీ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



హెల్పింగ్ హ్యాండ్ కార్యక్రమంలో సమస్త ప్రతినిధులు

# ఆదరించండి అభివృద్ధి చేస్తాం

**- టీడీపీ అభ్యర్థి మురళీ మోహన్**



**ఐరాల, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం, సంక్రాంతిపల్లె పంచాయతీ పరిధిలోని నూనీగుండ్లపల్లె, తత్రబండ, పాపానాయుడు పల్లె, మిట్టపల్లె, బేరిపల్లె, కరిపిరెడ్డిపల్లె, తదితర గ్రామాల్లో ఇంటింటికి ప్రచారంలో పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని డాక్టర్ కలికిరి మురళిమోహన్ అభ్యర్థించడం జరిగింది. నూనీగుండ్లపల్లె గ్రామంలో రోజువారి కూలీలను పలకరించి వారి యోగ క్షేమాలను డాక్టర్ కలికిరి మురళిమోహన్ తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అమలు అయ్యే సంక్షేమ పథకాల ఉపయోగాలను రోజువారి కూలీలకు తెలియజేశారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి డాక్టర్ కలికిరి మురళిమోహన్‌ని గెలిపించుకుంటామని గ్రామస్తులు, రోజువారి కూలీలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు బొమ్మన శ్రీధర్, బంగారుపాళ్యం మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జయచంద్ర నాయుడు, యువనాయకులు ప్రనీత్ చౌదరీ, సర్పంచ్ జే.పి.రమేష్, జనసేన నాయకులు దుర్గాప్రసాద్, శ్రీనివాసులు, టిడిపి, జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ద్వారా పేదలకు సేవ చేయడమే లక్ష్యం







**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో బిసిఎన్ చారిటబుల్ ట్రస్ట్, లయన్స్ క్లబ్, లియో లయన్స్ క్లబ్ సభ్యులు ఆధ్వర్యంలో బుధవారం పేదవారికి తోపుడు బండ్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ లయన్స్ క్లబ్ సభ్యులు డా. సునీల్ రాజు మాట్లాడుతూ తమ ఇంజనీరింగ్ కళాశాల నుండి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అదేవిధంగా లియో లయన్స్ క్లబ్ విద్యార్థులు తమ కళాశాల తరఫున సేవా కార్యక్రమాలను చేపడుతుండడం ముఖ్యంగా చదువుతోపాటు సేవా దృక్పథాన్ని తమ కళాశాల విద్యార్థులు అలవర్చుకోవడం తమ కళాశాల విద్యార్థులను ఎంతోమంది ఆదర్శంగా తీసుకోవడం తమకెంతో గర్వంగా ఉందన్నారు. లయన్స్ క్లబ్ ద్వారా కుప్పం నలుమూలల ఎంతోమంది పేదలకు సేవలు అందించడం జరుగుతుందని అందులో భాగంగా ఇంతకు మునుపు కూడా చిరు వ్యాపారులకు తోపుడుబండ్లను వితరణ చేసామని వాటి వలన ఎన్నో కుటుంబాలకు ఆదాయ వనరులను సమకూర్చడం జరిగిందంటూ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో 30 వేల రూపాయల ఖర్చుతో తిరిగి తోపుడుబండ్లను వితరణ చేయడం జరిగిందంటూ ఆయన తెలిపారు. సీఈవో సాగర్ రాజ్ మాట్లాడుతూ తమ కళాశాల నుండే కాకుండా తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా కూడా ప్రతి పేద కుటుంబానికి తమ సహాయ సహకారాలు అందించడానికి ఎప్పుడు ముందుంటామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ బాబు, లయన్స్ క్లబ్ జోనల్ చైర్పర్సన్ ఎ. మహేష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మాధవన్, శరవణ, గంగాధర్, పిఆర్ఓ ప్రవీణ్, కుప్పం సమాచారం సభ్యులు కలీం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యుద్ధానికి సిద్ధం... వైకాపా మహిళా నేత వాణి రెడ్డి

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బుధవారం తొట్టంబేడు మండలం వీరభద్రస్వామి ఆలయం వద్ద ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తూ సమర శంఖాన్ని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణి రెడ్డి పూరించారు. ఎన్నికలు ప్రచారంలో భాగంగా తొట్టంబేడు మండలం, కొమ్మనగుంట, హరిజనవాడ, గురుకుల పాలెం ఎస్సీ, ఎస్టీ కాలనీ, గాబుచేనులో ప్రతి గడపలో జగనన్న పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులుతో మమేకమవుతూ తాము గెలిచినప్పటి నుండి అనునిత్యం ప్రజా సేవలో తరిస్తూ కరోనా కష్టకాలంలో అండగా నిలిచిన తన భర్త బియ్యపు మధుసూదన్ రెడ్డికి మీ అందరి ఆశీర్వాదాలు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే సతీమణితో పాటు ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ముందుగా బియ్యపు శ్రీవాణి రెడ్డికి తొట్టంబేడు మండల అధ్యక్షుడు ఉన్నం వాసునాయుడు, ఎంపీపీ నిర్మలమ్మ మరియు మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ కె సక్కుబాయి అమ్మ, మోహన్, శ్రీనివాసులు, హరి రాయల్, వి సునీల్, కె గోపి నాయుడు, కె వసంత, కె గోపాల్, రామయ్య, చంద్రయ్య నాయుడు, బోర్డు మెంబర్ భాస్కర్,మనీ నాయుడు, కొన్నలి రమేష్, ఢిల్లీ బాబు, భక్తవత్సలం, నర్సింహులు, ప్రేమ్ కుమార్, సాగిరభి, రామ ప్రభ,ప్రమీలమ్మ, మాధవి, రుసేంద్రమని, పి మాధవి, ధనలక్ష్మమ్మ, ఇందిరా, మండల నాయకులు, కార్యకర్తకు పాల్గొన్నారు.



వైయస్సార్ పార్టీ ప్రచారంలో బియ్యపు వాణి రెడ్డి

## 2న డయల్ యువర్ ఈవో

**తిరుమల, మేజర్‌న్యూస్:** డయల్ యువర్ ఈవో కార్యక్రమం ఫిబ్రవరి 2వ తేదీ శుక్ర వారం ఉదయం 9 నుండి 10 గంటల వర కు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.



## ఇందిరాకాలనీ పాఠశాలలో ఎంఈఓ ఆకస్మిక తనిఖీ

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** వరదయ్యపాలెం మండల విద్యాశాఖ అధికారి సరస్వతి ఇందిరా కాలనీ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు.కాసేపు విద్యార్థులకు పాఠాలు చెప్పి, వారు ఏమి నేర్చుకుని ఉన్నారన్న విషయాలను రాబట్టారు. భోజన పథకానికి సంబందించిన విషయాలు తెలుసుకున్నారు. కొన్ని రికార్డులను పరిశీలించి,ప్రతి రికార్డును ఎప్పటికప్పుడు సరైన పద్దతిలో ఉంచాలని తెలిపారు.ప్రధాన ఉపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయుడు జయచంద్ర,ఎంఈఓ కు అడిగిన రికార్డులు చూపించారు.

## పేరుకు మాత్రమే గిరిజన మంత్రి

**- టీడీపీ తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు. ఎం.సుబ్బయ్య**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్టీ కమిషన్ ఉందని వాటి వల్ల ఒక్క గిరిజనునికి కూడా మేలు జరగలేదని టీడీపీ తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం సుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు, బుధవారం శ్రీకాళహస్తిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జగనన్న పాలనలో గిరిజనులను నట్టేట ముంచారని మండిపడ్డారు. గతంలో ఉన్న రాజ్యాంగ బద్ధమైన సంక్షేమ పథకాలను రద్దు చేయడమే కాకుండా ఈ నాలుగేళ్లలో గిరిజనులకు ఒక్క సంక్షేమ పథకం కూడా ఇవ్వలేదన్నారు. యస్టీ సబ్ ప్లాన్ నిధులు, యస్టీ కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. గడిచిన నాలుగేళ్ళలో గిరిజనులుపై దాడులు ఎక్కువయ్యా న్నారు. దాడులు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుపోగా వారికే సపోర్ట్ చేయడం గమనార్హం అన్నారు. గిరిజనులకు జాబ్ క్యాలెండర్ లేదు. బ్యాక్ లాగ్ పోస్టులు లేవ న్నారు. గిరిజన స్పెషల్ డియస్సి లేదన్నారు. గిరిజన విద్యార్థులకు సరైన ఉద్యోగ అవకాశలు కల్పించడంలో విఫలమయ్యారన్నారు.

## మహిళల భద్రతపై అవగాహన



**కుప్పం, మేజర్‌న్యూస్:** మహిళల భద్రతపై కుప్పం జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. కుప్పం పట్టణంలోని కుప్పం జూనియర్ కళాశాల నందు ఉమెన్ అవేర్నెస్ ప్రోగ్రాం నందు కె.సి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో గైనాకాలజిస్ట్ డాక్టర్ శిల్ప పాల్గొన్నారు. విద్యార్థులకు ఉమెన్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిల్ప, సుప్రియ, డాక్టర్ మహేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## 17 నుండి సోమేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పాతపేటలోని శ్రీ ప్రసన్న పార్వతీ సమేత సోమేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను ఫిబ్రవరి 17 నుండి 28వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని ఆలయ చైర్మన్ సుందరప్ప తెలిపారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు సంబంధించి బుధవారం ఆలయ ప్రాంగణంలో ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులతో పాటు భక్తులు సమావేశం అయ్యారు. వార్షిక బ్రహ్మోత్సవాలను ఈ ఏడు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ చైర్మన్ సుందరప్ప పేర్కొన్నారు.

## వేగనిరోదకాలు ఏర్పాటు చేయండి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెయి న్ గేటు దగ్గర రోడ్డు పైన వేగనిరోద కాలు ఏర్పాటు చేయాలని తల్లిదం డ్రులు కోరుచున్నారు. హైస్కూల్ వీధిలో ఎక్కువ రద్దీగా ఉండటం వలన ఆటోలు, ద్విచక్రవాహనాలు అతివేగం తో వెళ్తుంటారు. కావున ఇదివరకు పాఠశాల వదిలే సమయంలో విద్యార్థులు ఇబ్బందులు పడుచున్నారు. అలాగే మండలంలో ప్రతి పాఠశాల పరిసర ప్రాంతాలలో ఇరువైపులా వేగ నిరోదకాలు ఏర్పాటు చేయాలని వారు తెలియజేశారు. రెండు రోజుల క్రితం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద తృటిలో తప్పిన పెను ప్రమాదం. వేగ నిరోదకాలు ఏర్పాటు చేయడం వలన వాహనాలు వేగం తగ్గుతుంది. ప్రమాదాలు అరికట్టవచ్చును. అలాగే స్కూల్ జోన్ బోర్డులు ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు తెలియజేశారు.

## వార్డు మెంబర్ పదవికి రాజీనామా



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని దుర్గసముద్రం గ్రామ పంచాయతీ 7వ వార్డు మెంబర్ పదవికి బుటకపల్లికి చెందిన కె.ప్రభాకర్ రెడ్డి రాజీనామ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తన వ్యక్తిగత కారణాల వలన తన పదవికి రాజినామా చేస్తున్నట్లు తెలిపారు. తన రాజినామ పత్రాన్ని మండల అభివృద్ధి అధికారికి వ్యక్తిగతంగా సమర్పించడం జరిగింది.

# మైనార్టీల సంక్షేమం అవివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా**



**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిశీలకులుగాజుల ఖాదర్ బాషా, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు జాకీర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సర్దార్ అన్సర్ సమక్షంలో మైనార్టీ ప్రచార కమిటీ వేశారు. ఈ సందర్భంగా గాజుల ఖాదర్‌బాషా మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు న్యాయం చేయాలి వారు వెనకబడి ఉన్నారు అని గొప్ప మనసుతో చంద్రబాబు నాయుడు రాష్ట్ర అల్పసంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ ద్వారా గత ఐదు సంవత్సరాల హయాంలో 50% సబ్సిడీతో కూడుకున్న రూ.2 లక్షల వరకు రుణాలను 45,244 లబ్ధిదారులకు అందించడమైనది అని తెలిపారు. రాష్ట్ర నూర్‌భాషా ఫెడరేషన్‌ను కొత్తగా స్థాపించి 50 కోట్ల రూపాయలు గ్రాంటును అందించడమైనది, పేద ముస్లింలలో విద్యా వ్యాప్తి కోసం అనేక ఉర్దూ/ఇంగ్లీష్ మీడియం గురుకుల పాఠశాలలు ఏర్పాటుతో బాటు, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు అర్హులైన పేద విద్యార్థులందరికీ ఇతోధికంగా అందించటం జరిగింది అని చెప్పారు. పేద ముస్లిం విద్యార్థులు విదేశాలలో చదువుకునే అవకాశం కల్పిస్తూ ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున ఆర్థిక పరమైన సహకారం సుమారుగా 500 మందికి అందించటమైనది అని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మొదటిసారిగా నాడు చంద్రబాబు నాయుడు సుమారుగా 5,000 మంది ఇమామ్‌లకు రూ.5000 మౌజన్‌లకు రూ.3000 క్రమం తప్పకుండా ప్రతినెలా గౌరవవేతనాన్ని ఇచ్చి ఆదుకోవటమైనది తెలిపారు. ఎటువంటి షరతులు లేకుండా పేద ముస్లిం యువతుల వివాహం కోసం రూ.50 వేలు దుల్హన్ పథకం ద్వారా 38,500 మందికి ఆర్థిక సహకారాన్ని అందించడమైనది తెలిపారు. షాదీఖానా ఉర్దూ ఘర్ కొరకు స్థలం మరియు నిర్మాణం కోసం రూ.25 లక్షల నుంచి రూ.1 కోటి వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 200కు పైగా షాదీఖానాలు నిర్మించడం అయినది తెలిపారు. 11 లక్షల తెల్ల కార్డులు ఉన్న ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాతో బాటు సంక్రాంతి కానుక కూడా గత 5 సంవత్సరాల టీడిపి ప్రభుత్వ హయాంలో సుమారుగా రూ.500 కోట్ల విలువైన పండుగ సామాన్లు అందించడమైనది తెలిపారు. నాడు హైదరాబాద్ నాంపల్లిలో 11 అంతస్తుల సౌకర్యవంతమైన హజ్ హౌస్ నిర్మాణం, కడపలో రూ.25 కోట్ల ఖర్చుతో హజ్‌హౌస్ నిర్మాణం... అదేవిధంగా విజయవాడ నడిబొడ్డులో హజ్‌హౌస్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి, రూ.35 కోట్లు మొదటి విడతగా నిధులను విడుదల చేసిన ఘనత నాటి తెలుగుదేశం ప్రభుత్వానిది అన్నారు. టైలరింగ్, ఎంబ్రాయిడరింగ్, డీటీపీ, ల్యాబ్ టెక్నీషియన్, పోలీస్ ఉద్యోగం లాంటి రంగాలలో వేలాదిగా ముస్లిం యువతీ, యువకులకు రూ.53.89 కోట్లు ఖర్చు చేసి శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలను కల్పించడం జరిగిందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో అమలు చేసిన మైనార్టీ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేయకుండా రద్దుచేసి ముస్లింలను దగా చేసింది వైఎస్‌ఆర్సీపి ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్, ఉమర్, మునాఫ్ ఇస్మాయిల్ సజ్జు జావేద్ సలీం మహబూబ్ బాషా ఫైరోస్ ఇర్ఫాన్ ఖలీల్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆదరించిన పార్టీని వీడి టీడీపీకి జైకొట్టడం హేయమైన చర్య



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలంను గతంలో ఆదరించి అక్కున చేర్చుకున్న వైకాపాని వీడి ప్రస్తుతం టీడీపీకి జైకొట్టడం హేయమైన చర్యని స్థానిక వైఎస్‌ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి అభివర్ణించారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై లేనిపోని ఆరోపణ చేస్తూ బురద చల్లుతున్న నేపథ్యంలో అందుకు తగ్గట్టు వైఎస్ ఆర్సిపి నేతల ప్రత్యారోపణలు, నిరసనగలం మిన్నంటుతున్నాయి. ఇందులో భాగంగానే బుధవారం సత్యవేడు పట్టణం డాక్టర్ వైఎస్ ఆర్ విగ్రహం వద్ద పలువురు వైఎస్‌ఆర్సిపి నేతలు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, నారాయణవనం జడ్పిటిసి సుమన్ కుమార్ దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వైఎస్‌ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కోనేటి ఆదమూలంకు ఇదే టిడిపి టికెట్ ఇవ్వకపోతే వైఎస్‌ఆర్సిపి పార్టీ అక్కున చేర్చుకొని సముచిత స్థానం కల్పించిందన్నారు. 2011లో సత్యవేడు సమన్వయకర్తగా కొనసాగిన ఆదిమూలంకు ఇక్కడ నేతలు కార్యకర్తలు సంపూర్ణ సహకారం అందించి ఆయన అడుగు జాడల్లో నడిచామన్నారు. ఈ నేపథ్యంలోనే 2019లో కోనేటి ఆదిమూలంను 45 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించుకున్నామన్నారు. అయితే ప్రస్తుత రాజకీయ సమీకరణల నేపథ్యంలో సత్యవేడు నియోజకవర్గంలో కార్యకర్తలతో సమన్వయం కొరవడిన కారణంగా సీటు విషయంలో మార్పులు జరిగిందన్నారు. అయితే ఎంపీగా పోటీ చేయాలని కోనేటి ఆదిమూలంకు పార్టీ సూచించడం ఒక విధంగా రాజకీయ పదోన్నతి వచ్చినట్లు అయిందన్నారు. దీన్ని స్వాగతించాల్సింది పోయి లాలూచీ రాజకీయాలు నేరపి వైఎస్‌ఆర్సిపి పార్టీకి వెన్నుపోటు పొడిచి రాత్రికి రాత్రి టిడిపికి జై కొట్టడం సబబు కాదన్నారు. కనీసం 10 సం " పాటు జండాలు మోసిన కార్యకర్తలు నేతల అభిప్రాయాలు కూడా తెలుసుకోకుండానే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపణ గుప్పిస్తూ సైకిల్ ఎక్కడానికి సిద్ధం కావడం వైఎస్‌ఆర్ సీపీకి ద్రోహం చేయడమే అన్నారు. ఇప్పటికైనా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. తనయుడు సుమన్‌కుమార్ వైకాపా కార్యకర్తలు, నేతలు పట్ల వ్యవహరించిన తీరుతో మన స్థాపన చెందిన బాధితులు కూడా ఇప్పుడిప్పుడే ఒక్కొక్కరుగా బయటికి వచ్చి మీడియా ముందు వారి గళాన్ని విప్పడం ఇందుకు కారణం అన్నారు. అంతకు మునుపు వైకాపా నేతలు దిష్టిబొమ్మలను దగ్ధం చేసి కోనేటి ఆదిమూలం ఆరోపణలకు దీటుగా ప్రతిస్పందించారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, బెల్ట్ రమేష్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ, నాగలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంశీ రెడ్డి, మాస్టర్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి, సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు మునివేలు, ఎంపీ రవి, ఎంపీటీసీ శరవన, సర్పంచ్ శేఖర్, వైఎస్‌ఆర్సిపి నాయకులు శ్రీధర్ రెడ్డి, రాబర్ట్, సెంథిల్ కుమార్, ఢిల్లీ బాబు యాదవ్, కనకరాజ్, ఆరూరు శేఖర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ పిల్లల చదువుపై సమీక్ష

**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** మండలంలోని నీర్పాకోట ఎంపీపీ స్కూల్లో ఎంఈఓ రవీంద్రనాథ్ ఎంఈఓ 2 ముని సుబ్రహ్మణ్యం స్కూల్ పిల్లలను చదువుపై పలు ప్రశ్నలు అడిగి వారికి కొన్ని సూచనలు ఇచ్చారు. ఉన్నతమైన చదువులు చదవడంతో భవిష్యత్తులో పై స్థాయికి ఎదగగలరని వారు విద్యార్థులకు విద్యార్థులకు తెలియపరిచారు.



విద్యార్థులకు చదువుపై పలు సూచనలు సలహాలు తెలియజేస్తున్న మండల విద్యాశాఖ అధికారులు

## అర్బన్ హెల్త్ సెంటర్ల సేవలు భేష్

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో నిర్మించిన వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్వహణ సేవలు సంతృప్తికరంగా ఉన్నట్లు నేషనల్ క్వాలిటీ అసెస్మెంట్ స్టాండర్డ్స్ ఢిల్లీ బృందం డాక్టర్లు శ్రీనాథ్ రెడ్డి, రాజేశ్వర్, నిరంజన్ రెడ్డిలు తెలిపారు. పట్టణంలోని హెల్త్ సెంటర్లను ఈ బృందం బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రోగులు, సిబ్బందితో సమావేశమయ్యారు. సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓపి రిజిస్టర్లు, మందులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## మూడు రోజుల సదస్సు బ్రోచర్స్ ఆవిష్కరణ



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఎస్‌వి వైద్య కళాశాలలో 2024 ఆగస్టు నెలలో ప్రజాఆరోగ్యంపై జరుగునున్న మూడు రోజులు సదస్సు బ్రోచర్స్ ను సామాజిక వైద్య విభాగా ధిపతి, విజయనగరం ప్రభుత్వ వైద్య కళాశాల, ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులు డాక్టర్ అప్పలనాయుడు బుధవారం ఎస్వీ వైద్య కళాశాలలో ఆవిష్కరించారు. డాక్టర్ అప్పల నాయుడు మాట్లాడుతూ 2014లో నిర్వహించిన ఈ సదస్సును 10 ఏళ్ల తర్వాత నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ సదస్సులో ప్రజా ఆరోగ్యంపై పలు అంశాలుపై చర్చించి పేపర్ ప్రజెంటేషన్సు నూతనంగా ప్రజా ఆరోగ్యంపై కలుగుతున్న దుష్ప్రభావాలుపై సమావేశాలు నిర్వహించి, సంపూర్ణ ఆరోగ్యంగా ఎలా జీవించాలి అనే అంశముల మీద ప్రజారోగ్యం సంబంధించిన ముఖ్య నిపుణులతో యుజి, పీ.జి వైద్య విద్యార్థులు, నర్సింగ్, సోషల్ సైన్స్, అగ్రికల్చర్, వెటర్నరీ, విద్యార్థులకు కోసం ఈ కాన్ఫరెన్స్ నిర్వహించబడుతుందని తెలిపారు. రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు మాట్లాడుతూ ప్రజాఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాల్సిన అవసరంఅన్నారు. అందుకు కావలసిన ప్రివెంటివ్ మెజర్స్ ఎలా అందిపుచ్చుకోవాలో అనే అంశం మీద, కొత్తగా వస్తున్న అంతుపట్టలేని, వ్యాధులకు ఇలాంటి కాన్ఫరెన్స్ లు వైద్య నిపుణులకు, వైద్యులకు, వైద్య విద్యార్థులకు, ప్రజా ఆరోగ్య సంబంధాలతో ఉన్న ప్రతి ఒక్క విభాగమునకు ఇలాంటి సదస్సులు ఎంతైనా అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక వైద్య విభాగ అధిపతి, కాన్ఫరెన్స్ సెక్రటరీ డాక్టర్ సునీత, మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సహకారంతో ఈ కాన్ఫరెన్స్ ను దిగ్విజయంగా నడిపి ప్రజా ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రభుత్వానికి తెలిపి ప్రజా ఆరోగ్యం పట్ల సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. వైద్యంలో నూతన వరవడిని తీసుకొని రావాలని యు జి, పీజీ విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు. ఇందులో సామాజిక వైద్య విభాగ వైద్యులు, వైద్య సిబ్బంది యుజీ. పీజీ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## అందరి సమన్వయంతో
# జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తాం...

### - జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీ షా



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతి జిల్లాలో కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడం ఎంతో సంతోషంగా ఉందని, జిల్లాను అన్ని శాఖల సమన్వయంతో ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా అన్నారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ చేరుకున్న లక్ష్మీ షా అర్చకులు వేద మంత్రాలతో పూర్ణకుంభ స్వాగతం పలుకగా, జెసి శుభం బన్సల్, డిఆర్ఓ పెంచల కిషోర్ వెంట రాగా కలెక్టర్ ఛాంబర్ నందు లక్ష్మీ షా తిరుపతి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, ఆర్డీఓ లు, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు జిల్లా కలెక్టర్ కు పుష్ప గుచ్ఛాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ తన తల్లిదండ్రుల ఆశీర్వాదంతో, తిరుపతి జిల్లాలో కలెక్టర్‌గా ప్రజలకు సేవలు అందించుటకు నాకు అవకాశం ఇస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు, తిరుమల బాలాజీ కొలువైన తిరుపతి జిల్లాలో కలెక్టర్‌గా పనిచేయడం ఎంతో సంతోషంగా ఉన్నదని తెలిపారు. తిరుమల, తిరుపతి కి ఎంతో చారిత్రక ప్రాముఖ్యత, ప్రాశస్త్యం ఉన్నదని, జిల్లా ప్రగతి ఒక్కరితో సాధ్యం కాదని ఇది అన్ని శాఖల సమన్వయంతో సాధ్యమని, జిల్లా యంత్రాంగాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపిస్తూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి పేద ప్రజానీకానికి అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పనిచేయడం ఎంతో ఛాలెంజ్‌గా తీసుకొని ఎన్నికల కమిషన్ నిబంధనలు, ఆదేశాల మేరకు పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల అమలుతో పాటు తిరుపతి జిల్లాలో ప్రోటోకాల్ బాధ్యతలను కూడా సమర్థవంతంగా ప్రజా ప్రతినిధులు, టీటీడీ చైర్మన్, ఈఓ, ఎస్పీ తదితరులతో సమన్వయం చేసుకొని చేపడతామని తెలిపారు. జర్నలిజం ప్రజాస్వామ్యానికి వెన్నెముకగా మరియు పాత్రికేయులు కళ్ళు, చెవులుగా నిర్మాణాత్మక విమర్శ, ఫీడ్ బ్యాక్‌తో సమ సమాజ నిర్మాణానికి తోడ్పడేలా ఉండాలని వారు కోరారు. అనంతరం టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిని కలెక్టర్ మర్యాద పూర్వకంగా వారి నివాసంలో కలిశారు.




ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు నగర మేయర్ అముద

## క్రీడాకారులు జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

### - జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర స్థాయిలో చిత్తూరు జిల్లాను ప్రథమ స్థానంలో తెలిపే బాధ్యత జిల్లా క్రీడాకారులు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం చిత్తూరు నగరం లోని మెసానికల్ గ్రౌండ్ నందు జిల్లా స్థాయి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నగర మేయర్ అముద, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ అముద మాట్లాడుతూ ప్రజల మానసిక ఉల్లాసాన్ని, శారీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో క్రీడలు ప్రముఖ పాత్ర పోషిస్తుందని, అన్ని వేళలా రాష్ట్ర ప్రజల మేలు కోరే ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. యువత తమ శారీరక దృఢత్వాన్ని, పెంపొందించుటకు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకొనుటకు ఆడుదాం ఆంధ్ర ఒక మంచి వేదిక అని తెలిపారు. జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రూపొందించిందని, ఇందులో భాగంగా గ్రామ, వార్డు సచివాలయ, మండల, నియోజకవర్గ స్థాయిలో విజయవంతంగా నిర్వహించు కున్న క్రీడా పోటీలు జిల్లా స్థాయిలో జనవరి 31 నుండి ఫిబ్రవరి 03 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ స్థాయిలో క్రీడాకారులు సరియైన వేదిక లేకపోవడంతో వారి క్రీడా ప్రతిభను చాటు కోలేని పరిస్థితి ఉండేదని,ప్రస్తుతం ముఖ్యమంత్రి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా క్రీడాకారులకు చక్కని వేదిక ఏర్పాటు చేశారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆడుదాం ఆంధ్రలోగల క్రికెట్, వాలీ బాల్, కబడ్డీ, ఖోఖో, షటిల్ బాడ్మింటన్ వంటి 5 క్రీడల్లో జిల్లా స్థాయి ఆటల పోటీలకు చేరుకున్న క్రీడాకారులకు చిత్తూరు జిల్లా ను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాల్సిన బాధ్యత ఉందన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఎటువంటి వివాదాలకు తావు లేకుండా చూసుకోవాలన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో క్రీడలలో మొదటి బహుమతిగా రూ.60 వేలు, రెండవ బహుమతిగా రూ.30 వేలు, మూడవ బహుమతిగా రూ.10 వేలు అందిస్తారని, బాడ్మింటన్ క్రీడల్లో మొదటి బహుమతిగా రూ.35వేలు, రెండవ బహుమతిగా రూ.20 వేలు, మూడవ బహుమతిగా రూ.10 వేలు అందిస్తారన్నారు. క్రీడాకా రులకు భోజనం, తాగు నీరు వసతి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం అంతర్జాతీయ స్థాయిలో స్కేటింగ్‌లో రాణించిన క్రీడాకారులు నితిన్, శ్రావణి, ఖోఖోలో జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు రాజ్ కుమార్, కబడ్డీలో జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారిణి గుల్జార్‌లను మేయర్, జే సి అభినందించారు. కార్యక్రమం ప్రారంభోత్సవ అనంతరం నియోజకవర్గాల వారీగా క్రీడాకారుల పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కమీషనర్ అరుణ, చిత్తూరు ఆర్డిఓ చిన్నయ్య, డిఎస్‌డిఓ బాలాజీ, డిఎల్‌డిఓ రవి కుమార్, నియోజకవర్గ నోడల్ అధికారులు, క్రీడా కారులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ ఆసరా.. మహిళా సాధికారతకు దోహదం

**యర్రావారిపాలెంలో నాలుగో విడతగా రూ.4.21 కోట్లు.. చిన్నగొట్టిగల్లులో రూ. 5.54 కోట్లు వైఎస్సార్ ఆసరా నిధులు**



**యర్రావారిపాలెం, చిన్నగొట్టిగల్లు మేజర్‌న్యూస్:** వైఎస్సార్ ఆసరా పథకం మహిళా సాధికా రతకు దోహదం చేస్తోందని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వైఎస్సార్ ఆసరా నాలుగో విడత వైఎస్సార్ ఆసరా లబ్ధిదారులతో యర్రావారిపాలెం, చిన్నగొట్టిగల్లు మండలాల్లో బహిరంగ సభలు నిర్వహించారు. మహిళలు విశేష సంఖ్యలో తరలిరావడంతో సభా ప్రాంగణాలు పండుగ వాతావరణం నెలకొంది. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మోహిత్ రెడ్డికి మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు పూలమాలలు, దుస్సాలువలతో సన్మానించి సత్కరించారు. యర్రావారిపాలెంలో 4,572 మందికి నాలుగో విడతగా రూ.4.21కోట్లు మంజూరైనట్లు తెలిపారు. చిన్నగొట్టిగల్లులో రూ.5.54 కోట్లు నిధులు విడుదల చేసినట్లు వివరించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆసరా చెక్కులను మోహిత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా సీఎం జగన్ నవరత్న పథకాలను అమలు చేశారన్నారు. సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన తొమ్మిది పథకాలలో వైయస్ఆర్ ఆసరా పథకం ఒకటని చెప్పుకొచ్చారు. డ్వాక్రా మహిళలైన నా అక్క చెల్లెమ్మల కోసం ప్రారంభించిన బృహత్తర పథకంగా అభివర్ణించారు. ఈ పథకం కింద ప్రభుత్వం 2019 ఏప్రిల్ 11 వరకు బ్యాంకుల వద్ద పెండింగ్ లో ఉన్న బకాయిలను ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మహిళలు కుటుంబ అవసరాలకు అధిక వడ్డీలకు రుణాలు తెచ్చుకొని ఇబ్బందులు పడిన సందర్భాలను గుర్తు చేశారు. ఇప్పుడు మహిళలు అధిక వడ్డీతో రుణం తీసుకోవలసిన అవసరం లేదన్నారు. వైఎస్ఆర్సీపీ.ప్రభుత్వంలో మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందారని స్పష్టం చేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో మహిళలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత కల్పించారని తెలిపారు. పండుగ సందర్భాలలో మహిళలకు కానుకలు అందజేస్తూ మహిళా పక్షపాతిగా నిలుస్తున్నారని కొనియాడారు. మండలంలో సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నట్లు వెల్లడించారు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ.. మీ అందరి బిడ్డగా, అన్న దమ్ముడుగా అందుబాటులో ఉంటాను.. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదరించి ఆశీర్వదించాలని మోహిత్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ లు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ఇతర పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో ఎథిరాజా మఠం పీఠాదిపతి శ్రీశ్రీశ్రీ మెల్ కోటయ్ స్వామి, వర్తమాన సినీ నటి వైజయంతి మాల., టీడీపీ ఎమ్మెల్యే గణబాబు, తెలంగాణ ఎమ్మెల్యే గడ్డం వినోద్‌లు వేర్వేరుగా స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకమునుపు ఆలయం మహా ద్వారం వద్దకు చేరుకున్న ఎథిరాజా మఠం పీఠాదిపతి శ్రీశ్రీశ్రీ మెల్ కోటయ్ స్వామికి ఆలయ అధికారులు., ఆలయ అర్చకులు ఇస్థికాఫల్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.







**కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్న**
**కలెక్టర్ లక్ష్మీషా దంపతులు**

తిరుపతి జిల్లా కలెక్టర్‌గా బదిలీపై విచ్చేసిన లక్ష్మీ షా బుధవారం ప్రాతఃకాల సమయంలో కుటుంబ సమేతంగా శ్రీవారిని సుప్రభాత సేవలో సేవించి దర్శించుకున్నారు.

# టిడిపికి బీసీలే వెన్నెముక అని ...డాక్టర్ థామస్




**పెనుమూరు.మేజర్ న్యూస్...** ఆంధ్రప్రదేశ్ లో బీసీల పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నారు. బుధవారం పెనుమూరులో ఏర్పాటు చేసిన జయహో బీసీ కార్యక్రమం మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ కార్యకర్తలకు నాయకులకు ఉద్దేశించి ప్రసంగించారు. నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించినప్పటి నుంచి బీసీల అభివృద్ధికై పాటుపడుతూ నేడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూడా బీసీల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. బడుగు బలహీన ఎస్సీ ఎస్టీ మైనార్టీ కులాలకు ఎక్కువ శాతం రిజర్వేషన్ కల్పించిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం అని, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో కులమత బేధాలు లేకుండా అందించారన్నారు. అలాగే మండల అధ్యక్షుడు రుద్రయ్య నాయుడు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రచారం చేసుకునే నాయకుల కన్నా, కష్ట సుఖాలలో ఎల్లప్పుడు ప్రజల వెంట పార్టీ కోసం పని చేసే నాయకుడికి మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం పెనుమూరు తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు అశోక్ , భాస్కర్లు మాట్లాడుతూ బీసీలు అంటే బ్యాక్వర్డ్ క్లాసెస్ కాదని బ్యాక్ బోన్ క్లాసెస్ అని అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నో మార్గాల ద్వారా బీసీల అభివృద్ధికై పాటుపడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. గత చరిత్రలో చూసుకుంటే గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ కోటాల ద్వారా వివిధ పదవులు సైతం కట్టబెట్టి, బీసీలకు అత్యున్నత స్థానం కల్పించిన పార్టీ టిడిపి అని అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం పేద బీసీల కోసం జీవనోపాధి కల్పించి వారి యొక్క జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. బీసీలు అనుకుంటే ఎవరినైనా గద్దె దించి ఎవరినైనా గద్దెనెక్కించే సత్తా వారికి ఉందని, కాబట్టి ప్రతి ఒక్కరు కూడా రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీకి సంపూర్ణం మద్దతి ఇచ్చి చంద్రబాబు నాయుడు నీ ముఖ్యమంత్రి చేయాల్సిందిగా కోరారు.ఇప్పుడున్న జగన్ ప్రభుత్వంలో ఎవరికి కులవృత్తి కార్యక్రమాల్లో సంక్షేమ ఫలాలు అభివృద్ధి చేయలేదని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సబ్ ప్లాన్ కూడా నిర్వహించలేదని మండిపడ్డాడు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### సుప్రీంకోర్టు తీర్పు

# జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టు - డా. హెలెన్



**సత్యవేడు, మేజర్ న్యూస్...** టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబ పై వేసిన అక్రమ కేసుల్లో ఒకటైన ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని సత్యవేడు నియోజకవర్గ టిడిపి డా. హెలెన్ పేర్కొన్నారు.బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దు చేయాలని ప్రభుత్వం వేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేసిందన్నారు.చంద్రబాబు నాయుడుని ఇబ్బంది పెట్టాలని చూస్తున్న జగస్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు అన్నారు అధికార గర్వంతో జగన్ అండ్ కో పెట్టిన కేసులు తప్పుడివి అని సుప్రీంకోర్టు తీర్పుతో వెల్లడైందని స్పష్టం చేశారు ఐఆర్ఆర్ కేసులో సహ నిందితులపై ఉన్న ఉత్తర్వులు చంద్రబాబుకూ వర్తిస్తాయన్న సుప్రీంకోర్టు స్పష్టం చేస్తూ, గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పునే సుప్రీంకోర్టు కూడా సమర్థించిందని తెలిపారు. సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యాలతో ఇప్పటికైన జగన్ రెడ్డి, వైసీపీ నాయకులు సిగ్గుపడాలని కోరారు. జగన్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా సరే రాష్ట్ర ప్రజలు చంద్రబాబు వెంటే ఉన్నారని తెలిపారు.

అసంతృప్తితోనే వైసీపీపార్టీని వీడుతున్నారు ...వైసీపీపై అసంతృప్తితోనే ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు పార్టీని వీడుతున్నారని ఆమె తెలిపారు. పార్టీలో జగన్ తన ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికి ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను పావులుగా వాడుకుంటున్నారని విమర్శించారు.తనకు కేటాయించిన తిరుపతి పార్లమెంటును సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం తిరస్కరించారని, నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, మచిలీపట్నం బాలశౌరి, కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్, మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణ రెడ్డి వైసీపీకి రాజీనామా చేశారని ధ్వజమేత్తారు.

## కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్..** జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీ షా ను జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి బుధవారం కలెక్టర్ కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## డీఎస్సీ పై ప్రభుత్వం డ్రామా చేస్తుంది

### టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పృథ్వీరాజ్



**సత్యవేడు, మేజర్ న్యూస్...** అధికారంలోకి వచ్చి ఐదేళ్లు అవు తున్న ఇంతవరకు డీఎస్సీ నోటిఫికేషన్ విధులు చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆ డుకున్న వైసిపి ప్రభుత్వం ఎన్నికల సమీపించడంతో టెట్, డీఎ స్సీనోటిఫికేషన్ను విడ ు దల చేస్తామంటూ డ్రామా లాడుతోందని టీఎన్ఎస్ఎఫ్ (తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్) రాష్ట్ర కార్యదర్శి పృథ్వీరాజ్ ఒక ప్రక టనలో విమర్శించారు. 60 నెల లు అధికారం వెలగబెట్టిన జగ న్ చివరి 60 రోజుల్లో 6 వేల పో స్టులతో డిఎస్సీ నోటిఫికేషన్ అని హడావుడి చేస్తే జనం నమ్మరని ఏద్దేవా చేశారు. త్వరలో డ్రామాల వైసీపీ ప్రభుత్వం పోతుందని . యువతకు ఉ ద్యోగాలు ఇచ్చే దమ్మున్న టిడిపి-జనసేన ప్రభుత్వం వస్తుందని తెలిపారు.

# పోలీసుల సేవలో మరువలేనివి

### పదవీ విరమణ పొందిన పోలీసులకు జిల్లా ఎస్పీ సత్కారం



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్** ...వృత్తిలో అంకిత భావంతో నిరంతరం విధులు నిర్వహించిన పోలీసు సేవలు మరువలేనివని జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి అన్నారు. జిల్లాలో 21 మంది పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు సన్మాన సభ బుధవారం పీఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి పాల్గొని పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను ఆయన ఘనంగా సన్మానించి మాట్లాడారు.పోలీస్ శాఖకు ఇన్నాళ్ళు మీరు చేసిన సేవలు అమోగం, మరుపురానిదిఅని, అందరు తమకు ఇచ్చిన విధులను అంకితభావంతో నిరసించారని కొనియాడారు. మీ అనుభవాలు మాకు ఆదర్శప్రాయం, ఇన్ని రోజులు మీతో కలసి నేను పనిచేసాను కొద్ది రోజుల్లోన్నే జిల్లా మొత్తం నాకు ఆత్మీయులైనారు, ఆనాడు మీరు వేసిన విత్తనం ఈ రోజు మాహా వృక్షమై ఉంది. ఇప్పుడున్న తరం పోలీసులకు మీరే దిక్సూచి అన్నారు.పోలీసులు సమాజంలో కీలక పోషించారని, అదేవిధంగా తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పదవి విరమణ పొందిన పోలీసులకు జీవితంలో ఉద్యోగం, పదవి విరమణ సాదారణమని చెప్పారు.పదవి విరమణ పొందిన అధికారులు ఆకరి రోజు కూడా తన ఉద్యోగ ధర్మాన్ని, కర్తవ్యాన్ని నిర్వహించడం ఒక్క పోలీస్ కే సాధ్యమని అన్నారు. పదవి విరమణ పొందే రోజు కొంచెం వెసులుబాటు వుంటుందని, కానీ పరిస్థితుల ప్రభావం వళ్ళ పోలీసులకు భాధ్యతే ముఖ్యమని తెలిపారు. ఉద్యోగ విషయంలో పోలీస్ వ్యవస్థకు సేవలు అందించిన మీకు ఈ డిపార్టుమెంటు తప్పకుండా రుణపడి వుంటుందన్నారు. పదవి విరమణ పొందిన తరువాత అయినా బంధాలు, అనుభందాలకు దగ్గరై మీ కుటుంభ సభ్యులతో కలసి మిగిలిన జీవితాన్ని సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

పదవి విరమణ పొందిన తరువాత కూడా మీకు ఏదైనా సమస్యలు వస్తే పోలీస్ డిపార్టుమెంటు తలుపులు ఎప్పుడూ తెరిచే వుంటుందని మీ సమస్యలను పరిష్కరించడంలో పోలీస్ శాఖ ముందు వుంటుందని తెలిపారు. జిల్లా పోలీస్ సిబ్బంది అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఎస్సైలు చిన్న వెంకటయ్య, మధుసూదన్, ఏ ఎస్ ఐ లుసుబ్రమణ్యం, బి చంద్రశేఖర్, డి.కే.మునిరత్నం, బి.వెంకటేసు, డి.మోహన్, హెడ్ కానిస్టేబుల్ కే.శ్రీనివాసులు, సి.వాసు, ఈ.గంగాధరం, ఆర్.వెంకటపతి, 8.ఎం. సుబ్బయ్య, ఏ.గుణశేఖర్, సిహెచ్.వి.రాజశేఖర్, పి.సుధాకర్ గుప్తా,పి.దీన దయాల్, ు.చిరంజీవి,కె.రామచంద్ర రాజు, డి.కే.మునిరత్నం, బి.వెంకటేసు, బి.సుబ్రహ్మణ్యం, ఎం.నాగేశ్వరరావు, ఎస్.కే. కరీం సాహెబ్, లను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి అడ్మిన్ వెంకటరావు, క్రైమ్ విమలకుమారి, డి.యస్.పి లు నరసప్ప, సురేంద్ర రెడ్డి పదవి విరమణ పొందిన కుటుంబ సభ్యులు, పోలీసు అసోసియేషన్ ప్రెసిడెంట్ సోమశేఖర్, సెక్రటరీ శంకర్ రెడ్డి, కామరాజు, శేఖర్ పాల్గొన్నారు

# విద్యుత్ అధికారుల సేవలు అభినందనీయం

### ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ ఎన్ వి ఎస్ సుబ్బరాజు

**(తిరుపతి, మేజర్ న్యూస్ బ్యూరో)..** .ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ జనరల్ మేనేజర్లుగా పదవీ విరమణ చేసిన సి. శారద, పి. నాగరాజుల సేవలు అభినందనీయమని ఆ సంస్థ డైరెక్టర్ (టెక్నికల్ ,హెచ్ ఆర్ డి) ఎన్.వి.ఎస్. సుబ్బరాజు పేర్కొన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని అనెక్స్ బిల్డింగ్ సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సుబ్బరాజు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హోదాల్లో వారు నియోగదారులకు అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఉద్యోగ ప్రయాణంలో పదవీ విరమణ అనేది తప్పనిసరని, ప్రతి ఉద్యోగి నిర్ణీత సమయం తర్వాత పదవీ విరమణ చేయాల్సిందేనని అన్నారు. వారు కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. జీఎం హోదాలో పదవీ విరమణ పొందిన సి. శారద, పి నాగరాజులు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హోదాల్లో విధుల నిర్వహణలో తమకు సహకరించిన అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని సంస్థ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, డి.ఎస్. వరకు మార్, వై లక్ష్మీ నరసయ్య, కె. గురవయ్య, కె.ఆర్.ఎస్. ధర్మ జ్ఞాని, వి. సురేష్ కుమార్, జాయింట్ సెక్రటరీ ఏ. రాధా జయశ్రీ,, ఓఎస్ డి శ్రీనివాసులు, జనరల్ మేనేజర్లు రామచంద్ర రావు, జానకిరామ్, ఆదిశేషయ్య, పద్మ, శోభా వాలెంటీనా, సురేంద్ర, మురళి, వెంకటసుబ్బయ్య, సురేంద్ర రావు, గోపాల్ కృష్ణ, శ్రీకాంత్, తిరుపతి సర్కిల్ ఎస్ఇ ఎం. కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపలో హారతులిస్తూ.. ఆత్మీయత పంచుతూ..

**-సంక్షేమ సారథికి మరోసారి పట్టం కట్టాలని విజ్ఞప్తి**
**-మిట్టపాళెంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** "ప్రతి పల్లెలో పర్యటిస్తూ.. కనిపించే ప్రతి ఒక్కరినీ పలుకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పట్ల అక్కడి జనం ఆత్మీయతను చాటుతున్నారు. గడప గడపలో హారతులు పట్టి స్వాగతం పలికారు. వచ్చే ఎన్నికల్లో మోహిత్ రెడ్డి విజయానికి కృషి చేస్తామని మాట ఇచ్చారు." చంద్రగిరి మండలం మిట్టపాళెం పంచాయతీ పరిధిలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. ముందుగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన తర్వాత గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ జాబితాలను అందజేశారు. ఆ తర్వాత ప్రతి ఇంటా లబ్దిదారులతో మాట్లాడి సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ఆరా తీశారు. గ్రామ శివార్లలో స్థానిక ప్రజలు హర్షిత్ రెడ్డికి హారతులు పట్టి సాదరంగా ఆహ్వానించి గజ మాలతో సత్కరించారు. గడప గడపలో ప్రతి ఇంటా కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన మేలును అక్కడి జనం గుర్తు చేసుకున్నారు.

**అంతటా.. అపూర్వ స్వాగతం:** చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి, జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు గురించి హర్షిత్ రెడ్డి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో రాజకీయ కక్షలకు అవకాశం లేకుండా అందరినీ సమానంగా చూసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి తీరు పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మిట్టపాళెం గ్రామం నుంచే మండల పరిషత్ అధ్యక్షులుగా హేమేంద్ర కుమార్ రెడ్డి బాధ్యత నిర్వహిస్తుండటంతో స్థానిక సమస్యలు సత్వరం పరిష్కారం చేయాలని తన వెంట వచ్చిన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, పలువురు మండల స్థాయి నేతలు, ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## వైఎస్‌ఆర్సిపి జిల్లా మహిళా విభాగ కమిటీ ప్రధాన కార్యదర్శిగా మస్తాని



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** వైఎస్‌ఆర్సిపి తిరుపతి జిల్లా మహిళా విభాగ కమిటీ ప్రధాన కార్యదర్శిగా సత్యవేడు మండల కో ఆప్షన్ మెంబర మస్తాని నియమితులయ్యారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఎంపీపీ సుశీల్ కుమార్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధుల సిఫార్సు మేరకు పార్టీ హైకమాండ్ వైఎస్‌ఆర్సిపి జిల్లా మహిళా విభాగ కమిటీ నియామకాన్ని మంగళవారం విడుదల చేసింది. ఈ నేపథ్యంలో సత్యవేడుకు చెందిన ఆ పార్టీ సీనియర్ నాయకురాలు, కో ఆప్షన్ మెంబర్ మస్తానమ్మను తిరుపతి జిల్లా మహిళా విభాగ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించినట్టు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. కాగా మహిళా విభాగ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మస్తానమ్మ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. దీన్ని గుర్తించిన పార్టీ హైకమాండ్ జిల్లా మహిళా విభాగ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఆమెను నియమించారు. మస్తానమ్మ నియామకం పట్ల పలువురు వైకాపా నేతలు హర్షం వ్యక్తం చేశారు.

## మానసిక వికలాంగులకు పుస్తకాలు పంపిణీ



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరంలోని భవిత పాఠశాల యందు ఉపాధ్యాయురాలు సింధు ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు అవసరమయ్యే పలక, నోటు పుస్తకాలు, పండ్లు, బిస్కెట్లు, ఆహారాలను తేజువర్మ కుమారుడు రీదాన్ వర్మ ఏడవ పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి వితరణ చేయడం జరిగింది. దివ్యాంగ పిల్లలతో వారి సంతోషాన్ని పంచుకొని వారితో కొద్దిసేపు కాలక్షేపంగా సంతోషాన్ని పంచుకొని పాఠశాలకు ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు ఉండాలని, ఏ అవసరమున్న మాకు తెలిపిన వెంటనే తప్పక మా సహకారం ఉంటుందని తేజూవర్మ తెలిపారు.

## వైఎస్‌ఆర్సిపి జిల్లా యువజన విభాగ కమిటీ ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్ రెడ్డి



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** వైఎస్‌ఆర్సిపి తిరుపతి జిల్లా యువజన విభాగ కమిటీ ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్ రెడ్డి నియమితులయ్యారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఎంపీపీ సుశీల్ కుమార్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధుల సిఫార్సు మేరకు పార్టీ హైకమాండ్ వైఎస్ ఆర్సిపి జిల్లా యువజన విభాగ కమిటీ నియామకాన్ని మంగళవారం విడుదల చేసింది. ఈ నేపథ్యంలో సత్యవేడు మండలం ఇరుగుళం గ్రామానికి చెందిన శ్రీధర్ రెడ్డిని జిల్లా యువజన విభాగ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించినట్టు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. కాగా యువజన విభాగ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన శ్రీధర్ రెడ్డి గత కొంతకాలంగా వైఎస్‌ఆర్సిపి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. దీన్ని గుర్తించిన పార్టీ హైకమాండ్ జిల్లా యువజన విభాగ కమిటీ ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్ రెడ్డిని నియమించారు. శ్రీధర్ రెడ్డి నియామకం పట్ల పలువురు వైకాపా నేతలు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజల సమస్యలపై పోరాడే వారికి అవకాశం ఇవ్వండి

**- ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గమ్మ**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో ఏ చిన్న సమస్య ఎదురైనా ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి భరత్ కు కుప్పం ఎమ్మె ల్యేగా భరత్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్సీ భార్య దుర్గ కోరారు. బుధవారం కుప్ప మున్సిపాలిటీ పరిధిలో 10 వార్డు ఎస్సి కాలనీ, బిసీ కాలనీ, శ్రీలంక కాలనీ, చిన్న కుర్లపల్లి, శాంతి నగర్,18 వార్డు రామచంద్ర రోడ్డు, 20 వ వార్డు వజ్రవేలు వీది, రామచంద్ర రోడ్డులో ఆమె పర్యటించి మహిళలకు సారే, చీరలు అందించి భరత్ ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ వాటిని అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారానికి కృషి చేసే వారికి ఒక అవకాశం ఇవ్వాలని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజల వద్దకు వచ్చి డబ్బు మద్యం పంచి గెలవాలనుకునే వారికి ఈసారి గుణపాఠం చెప్పాలన్నారు.

## ఎస్పీడీసీఎల్ అధికారుల సేవలు అభినందనీయం

**: డైరెక్టర్ ఎన్ వి ఎస్ సుబ్బరాజు**

తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ జనరల్ మేనేజర్లుగా పదవీ విరమణ చేసిన సి. శారద, పి. నాగరాజుల సేవలు అభినందనీయమని ఆ సంస్థ డైరెక్టర్ (టెక్నికల్, హెచ్ఆర్‌డి) ఎన్.వి.ఎస్. సుబ్బరాజు అన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని అనెక్స్ బిల్డింగ్ సమావేశ మందిరంలో బుధవారం అధికారులు పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సుబ్బరాజు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హెూదాల్లో వారు నియోగదారులకు అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఉద్యోగ ప్రయాణంలో పదవీ విరమణ అనేది తప్పనిసరని, ప్రతి ఉద్యోగి నిర్ణీత సమయం తర్వాత పదవీ విరమణ చేయాల్సిందేనని అన్నారు. వారు కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. జిఎం హెూదాలో పదవీ విరమణ పొందిన సి. శారద, పి నాగరాజులు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హెూదాల్లో విధుల నిర్వహణలో తమకు సహకరించిన అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని సంస్థ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్చాలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, డి.ఎస్. వరకు మార్, వై లక్ష్మీ నరసయ్య, కె. గురవయ్య, కె.ఆర్.ఎస్. ధర్మ జ్ఞాని, వి. సురేష్ కుమార్, జాయింట్ సెక్రటరీ ఏ. రాధా జయశ్రీ,, ఓఎస్ డి శ్రీనివాసులు, జనరల్ మేనేజర్లు రామచంద్ర రావు, జానకిరామ్, ఆదిశేషయ్య, పద్మ, శోభా వాలెంటీనా, సురేంద్ర, మురళి, వెంకటసుబ్బయ్య, సురేంద్ర రావు, గోపాల్ కృష్ణ, శ్రీకాంత్, తిరుపతి సర్కిల్ ఎస్ఇ ఎం.కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

## డిప్యూటీ కలెక్టర్ కోదండరామిరెడ్డికి సత్కారం



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కోదండరామిరెడ్డిని కలిసిన ఎంఏ జబ్బార్ ట్రస్ట్ అధి నేత డాక్టర్ షేక్ ఫరీద్ బాబా. బుధ వారం అయన కార్యాలయంలో కలసి పుష్ప గుచ్ఛం అందించి దుసాలువతో సత్కరించారు. ఈ సంద్భంగా డాక్టర్ షేక్ ఫరీద్ బాబా మాట్లాడుతూ రైతు కుటుంబంలో జన్మించి అంచలంచెలుగా ఎదిగిన వ్యక్తి సామాన్య రైతు కుటుంబంలో జన్మించి ప్రభుత్వ పాఠశాలలో విద్యాబాసాన్ని ప్రారంభించి కళాశాలలో ఉన్నత చదువులను చదివి అనంతరం ఎస్ఐ,పి,ఎఫ్‌గా గుత్తిలో 1988,1992, విధులను నిర్వహించి ఎస్ఐ,పి,ఎఫ్, మౌలాలిలో 1992, 1995, వరకు పనిచేసే ఉన్నత చదువులను చదివి డిప్యూటీ తాసిల్దారుగా 1995, 2005, వరకు పనిచేసే, ప్రమోషన్‌తో తాసిల్దారుగా ఉన్నత పదవిని పొంది 2005 నుండి, 2012 వరకు విధులను గొప్పగా నిర్వహించి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్గా ప్రమోషన్ పొంది 2012 నుండి నిరంతర విధులను నిర్వహిస్తున్నారు. నేడు ఆయనను కలవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.

## వీధి బాలలకు చేయూతనిద్దాం: న్యాయమూర్తి సింధు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** వీధి బాలలను గుర్తించి వారికి చేయూతనందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జూనియర్ సివిల్ జడ్జ్ సింధు తెలిపారు. బుధవారం పట్టణంలోని ధోబి కాలనీలో గల మున్సిపల్ హైస్కూల్లో వీధి బాలలపై సదస్సు నిర్వహించారు. న్యాయమూర్తి సింధు మాట్లాడుతూ, వీధి బాలలకు సహాయం అందించేందుకు వారిని గుర్తించి సంక్షేమ హాస్టల్లో చేర్పించడం, పాఠశాలల్లో విద్యాబోధన చేయడం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గౌరీ శంకర్, హెచ్ఎం సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు జిజేయం చేయూత



చిరు వ్యాపారులకు తోపుడుబండ్లను అందజేస్తున్న జిజేఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నియోజకవర్గం లోని చిరు వ్యాపారస్థులకు అండగా నిలిచేందుకు జి జే యం ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక లక్ష్మీ నగర్ కాలనీ నందుగల జి జే యం కార్యాలయం ఆవరణలో ఆరవ విడత 50 మంది చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు, పాని పూరీ, టిఫిన్ బండ్లను జి జే యం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, సీనియర్ తెలుగుదేశం నాయకులు గురజాల జగన్ మోహన్, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు ద్వారా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారం నిర్వహించడానికి హార్దిక ఇబ్బందులు పడుతున్న చిరు వ్యాపారస్తులకు తమ వంతు సాయంగా తోపుడుబండ్లను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటిల సురేంద్ర కుమార్, 20వ డివిజన్ కార్పొరేటర్ అశోక్ కుమార్, టిడిపి రూరల్ మండలం ఇంచార్జ్ శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు మాడ వీధుల్లో విద్యుత్ దీప స్తంభాలు

**- ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వస్థానం ఆధ్వర్యంలో నాలుగు మాడ వీధులలో నూతనంగా విద్యుత్ దీప స్తంభాలను ఒక కోటి 80 లక్షలుతో పనులను శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో నాలుగు మాడవీధులలో అండర్ గ్రౌండ్ ద్వారా ఏర్పాటైన విద్యుత్ కేబుల్స్ కి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ద్వారా ఒక కోటి 80 లక్షలుతో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నాలుగు మాడో వీధిలో నాలుగు రకాలుగా నందీశ్వరుడు, పాము, సాలెపురుగు, ఏనుగులతో కూడిన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. ఈ నెల తొమ్మిదో తేదీన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి చేతులు మీదుగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవం లోపల పనులను పూర్తి అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ నూక రత్నమ్మ, ఏఈ రాజేశ్వరి, ఎలక్ట్రికల్ ఏఈ మురళి దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ధర్మకర్తల మండలి నియామకానికై దరఖాస్తులు ఆహ్వానం

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** దేవాదాయ ధర్మదాయ శాఖ ఉప కమిషనర్ ఉత్తర్వుల మేరకు శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయ నూతన ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ ఈవో కె.మమత ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఆలయ కార్యాలయంలో పని వేళల్లో సంప్రదించి ఇందుకు సంబంధించిన దరఖాస్తులు పొందవచ్చని పేర్కొన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులు 20 రోజులలోపు ఆలయ కార్యనిర్వహణాధికారికి అందజేయాలని తెలిపారు.